



# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.




సంపుటి 18 | సంచిక 253

శుక్రవారం | 4 జూలై 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


**అనుగ్రహం** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం అష్టమి మ.2.40 వరకు, హస్త మ.3.08 వరకు వర్జ్యం రా.11.57 నుంచి 1.40 వరకు రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.45 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

### నష్టాల్లో స్టాక్
## మార్కెట్‌లు



5 లో

- 170 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్, 48 పాయింట్లు పడిన నిఫ్టీ
- బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు, ఆటో రంగంలో కొనుగోళ్లు
- నెల రోజుల గరిష్ఠ స్థాయికి బలపడిన రూపాయి మారకం విలువ

### మన ఆకాష్ వైపు
## బ్రెజిల్ చూపు




- ఆపరేషన్ సిందూర్ విజయవంతంలో ఆకాష్ ప్రధాన ఆకర్షణ
- భారత ఇతర భారతీయ రక్షణ సాంకేతికతలపై బ్రెజిల్ ఆసక్తి

వివరాలు-6లో

### ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత
# పురస్కారం

**ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా అవార్డు**

- మోడీకి అవార్డును అందజేసిన ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమానీ
- ప్రజాస్వామ్య ఆత్మను వెలుగించే ఘనత ఘనాదే
- 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నా
- అవార్డు స్వీకరణ సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ

ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గౌరవం దక్కింది. పశ్చిమ ఆఫ్రికా దేశం ఘనామోదీ ఘనా అత్యున్నత పురస్కారం ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా అవార్డు అందుకున్నారు. . రెండురోజుల పర్యటనలో భాగంగా ఘనా వెళ్లిన ప్రధాని మోదీని ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా అవార్డుతో ఆ దేశం సత్కరించింది. రాజధాని ఆక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ ద్రమానీ మోదీకి ఈ అవార్డును అందజేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ.. *140* కోట్ల మంది భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను ఉద్దేశించి ప్రసంగించటం నా భాగ్యంగా భావిస్తున్నాను. ప్రజాస్వామ్య ఆత్మను వెలుగించే ఘనా నేలపై ఉండటం నాకు దక్కుతున్న గొప్ప గౌరవం.



6 లో

### కన్నడ సీఎం వ్యాఖ్యలు
## బాధాకరం

- కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ
- సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఆగ్రహం
- ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో కోట్ల ప్రాణాలు కాపాడితే నిందలా? స్పందించిన సీరమ్ ఇన్‌స్టిట్యూట్




6 లో

ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ఇప్పటికే ఐసీఎంఆర్, ఎయిమ్స్ లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు స్పష్టతను ఇచ్చాయి.

### భారత్-యూఎస్ మధ్య
## కీలక డీల్ జరిగే ఛాన్స్!

**ఒప్పందం కుదరకపోతే టారిఫ్ భారీగా పెరిగే అవకాశం**


ఈ మేరకు 48 గంటల్లో కీలక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నట్లు నివేదికలు అందుతున్నాయి. ఇప్పటికే ఇరు దేశాల మధ్య రహస్య చర్చలు జరిగాయి. అంతేకాకుండా భారత్తో భారీ ఒప్పందం జరగబోతుందని ఇప్పటికే ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.



6 లో

### ఉత్తర భారతంలో
## భారీ వర్షాలు

ఉత్తర భారతాన్ని భారీ వర్షాలు భయపెడుతున్నాయి. పర్వత ప్రాంత రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, హిమాచర్ ప్రదేశ్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి.



6 లో

### 19న అఖిలపక్ష
## సమావేశం

- జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి



6 లో

### చిల్లిగవ్వ ఇవ్వని వ్యక్తులు
# పీ4పై విమర్శలా?



2 లో

- సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ4
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు
- మామిడి రైతుల సమస్యలు తీరుస్తాం.. రైతులకు మాపై నమ్మకం ఉంది
- కుప్పంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### కుప్పంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్
## ప్రపంచానికే నమూనా



2 లో

- వైద్యారోగ్య రంగంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ గేమ్ ఛేంజర్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజినెర్వ్ సెంటర్
- రోగుల వ్యక్తిగత వివరాలను డిజిటల్‌గా నిర్వహించేలా డిజ నెర్వ్ కేంద్రం
- కుప్పం ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రంలో తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు

### ఉగ్రవాదుల లింకులు గత
## పాలకుల పాపమే

- విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు
- హోమ్ మంత్రి అనిత వ్యాఖ్యలు

విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులు బయటపడటానికి గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా సమావేశం జరిపిన ఆధారాలు లేవన్నారు.




7 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### బీసీలకు స్థానిక సంస్థల్లో
## రిజర్వేషన్లు కల్పించాలి

- 42% రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి
- రాజకీయ పార్టీలు తమ వైఖరి స్పష్టం చేయాలి
- తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో *42%* రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాఎష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్‌లోని బీసీ భవన్ వద్ద తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృాఎష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షుడు జి.అనంతయ్య, రవియాదవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.



3 లో

### రుషికొండ బీచ్‌ను సందర్శించిన
## మంత్రి కందుల దుర్గేష్

- బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ తర్వాత పరిశీలన
- బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగిస్తాం
- అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి సాగర తీరంలో డబుల్ డెక్కర్ బస్సుల పరిశీలన




2 లో

### తెలుగు రాష్ట్రాల నుంచి అయోధ్య,
## బెంగళూరుకు వందేభారత్ స్లీపర్

- రూట్, షెడ్యూల్
- దశల వారీగా అమలుకు నిర్ణయం

### వారసుడి ఎంపిక
## దలైలామా దే



**చైనా వైఖరిపై స్పందించిన భారత్**

బౌద్ధుల మత గురువు దలైలామా వారసుడిని ఎంపిక చేయాలని భావిస్తున్న చైనా వైఖరి పట్ల భారత్ స్పందించింది. కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ డ్రాగన్ చేస్తున్న డిమాండ్ను తోసిపుచ్చింది. ఈ మేరకు 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు స్పష్టం చేశారు.

వివరాలు-6లో



# తోతాపురి మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

● రూ. 4 సబ్సిడీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు ● ఆత్మహత్యే శరణ్యం అనుకున్న సమయంలో రైతులకు సబ్సిడీ ఇవ్వడం మహా అద్భుతమైన ఆలోచన ● వ్యవసాయ శాఖ మంత్రిగా అచ్చెన్నాయుడు పనితీరు చాలా బాగుందంటున్న రైతులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కష్టకాలంలో మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్రస్థాయిలో తోతాపూరి రకం మామిడికి మద్దతు ధరను ప్రకటించిన విషయం తెలిసిందే. పంట కోత దశలోనే తోతాపూరి రకానికి టన్నుకు మద్దతు ధర 12 వేల రూపాయలుగా నిర్ణయించింది ప్రభుత్వం. ఇందులో మామిడి జ్యూస్ ఫ్యాక్టరీలు 8 వేల రూపాయలను మామిడి రైతులకు అందజేస్తారు. మరో రూ.4 వేలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్ అయి మామిడి పంట దిగుబడి ఎక్కువ ఉన్న కారణంగా కిలో రూ.8 బదులు 2.5 3 3.5 రూపాయలకు కొనుగోలు చేస్తామని పలు కంపెనీలు రైతులకు నరకం చూపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇబ్బందులకు గురవుతున్న మామిడి రైతులకు ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీ రూపంలో అందచేసి కొండంత అండగా నిలిచింది. లబ్దిపొందిన రైతులు ప్రభుత్వం పనితీరుపై, సబ్సిడీ ఆలోచన చేసినందుకు, కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టినందుకు సీఎం చంద్రబాబు నాయుడును, వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు ను పనితీరు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ఆత్మహత్యే శరణ్యం అన్న సమయంలో సబ్సిడీ అందచేయడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు

## కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు–ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ–నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి. అని చంద్రబాబు చెప్పారు.

టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి

ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5–6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం. అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

### పలువురిని అదుపులోకి

# తీసుకున్న పోలీసులు

## గంజాయ్, డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయమన్న ఈగల్ చీఫ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ తెలిపారు. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు డ్రగ్స్ రవాణాపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో రైళ్లలో ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు కొరమండల్ రైల్లోప్లవురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తరలిస్తున్న గంజాయి చాక్లెట్లను, గంజాయినీ ఈగల్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా రవి కృష్ణ మీడియాతో మాట్లాడుతూ, గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేయిస్తున్నామని అన్నారు. ఏపీలో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సరఫరా చేసిన అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. గంజాయి సప్లై చేస్తున్న వారిని గుర్తించి వారి ఆస్తులను అటాచ్ చేశామని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి అమ్మినా, కొన్నా, సప్లై చేసిన ఎవ్వరిని వదిలి పెట్టమని హెచ్చరించారు. గంజాయి, నిషేధిత డ్రగ్స్ సప్లై చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సరఫరా చేసిన అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. గంజాయి సప్లై చేస్తున్న వారిని గుర్తించి ఆస్తులను అటాచ్ చేశామని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి అమ్మినా, కొన్నా, సప్లై చేసిన ఎవ్వరిని వదిలి పెట్టబోమని రవి కృష్ణ హెచ్చరించారు.. గంజాయిని రైళ్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు. ఆర్పీఎఫ్, జీఆర్పీ, రైల్వే, ఈగల్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టిందని ఆకే రవి కృష్ణ వెల్లడించారు.

### తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా

# సాగు త్రాగు నీరు విడుదల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గురువారం తాడివూడి గ్రామంలో గోదావరికి పూజలు నిర్వహించి సారె సమర్పించి పంపు నంబర్–1 ను మంత్రి నిమ్మల రామా నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ, తాడివూడి ఎత్తిపోతల పథకం ద్వారా తూర్పు గోదావరి , ఏలూరు జిల్లాలలోని 14 మండలా ల్లోని 130 గ్రామాల్లో స్వయం ప్రవాహం ద్వారా మొదటి దశలో లక్షా 38 వేల ఎకరాల, రెండవ దశలో 68,600 ఎకరాల ఆయ కట్టు కు సాగు నీరు అందనుందనీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా తాడివూడిలో ఎత్తిపోతల పథకంలోని పంపు ను ప్రారంభించడం ద్వారా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం సాయంత్రం సాగు నీటిని విడుదల చేశారు. తాడివూడి ఎత్తిపోతల పథకంలోని 8 పంపుల ద్వారా గోదావరిలోని నీటిని ఎత్తి తాడివూడి కాలువ లో పోస్తారు. తద్వారా ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 1,57,000 ఎకరాల ఆయకట్టుకు ఈ ఖరీఫ్ సీజన్ లో సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో 5,40,000 జనాభాకు త్రాగునీరు సరఫరా చేయుటకు ప్రతిపాదించినట్లు తెలియ చేశారు. అంతకుముందు తాడివూడి ఎత్తిపోతల పథకం పంపు ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రికి పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నీటి విడుదల కార్యక్రమంలో భాగంగా మంత్రి గోదావరి మాతకు పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా సారె సమర్పించారు. అనంతరం మంత్రి తాడివూడి ఎత్తిపోతల పథకంలోని పంపు నంబర్–1 ను ప్రారంబించి నీటిని విడుదల చేశారు. రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు కలిగించే ఈ ప్రాజెక్టు, తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా కూడా కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా తూర్పు గోదావరి,ఏలూరు జిల్లాలోని 14 మండలాల్లోని 139 గ్రామాలకు తాగునీటి సరఫరా మెరుగవుతుందని, తద్వారా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్యాకేజీ 4 కింద సబ్ లిఫ్ట్ 1 నుంచి 4 పంపులలో 1 నుంచి 3 పంపుల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. సబ్ లిఫ్ట్ 5 ద్వారా దేవరపల్లి మండలం పరిధిలో నిర్మించి, పాక్షికంగా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి రామా నాయుడు తెలియ చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యంలో 2,06,600 ఎకరాలకు గాను తూర్పు గోదావరి జిల్లాలో 1,01,785 లకి గాను 97,433 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తాడివూడి ఎత్తిపోతల పథకం అందుబాటులోనికి తీసుకుని వొచ్చిన తర్వాత 2006 నుంచి 2024 వరకు 51.402 టి ఎమ్ సి నీటి వినియోగం చెయ్యడం జరిగిందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, సూపరిండెంట్ ఇంజనీర్ సుగుణాకర్ రావు, ఏపీ సాగునీటి సంఘాల ప్రాజెక్టుల అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, కొవ్వూరు ఆర్డీవో రాణి స్మ్మిత, జల వనరుల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రూట్ మ్యాప్ ప్రకటించాలి

● తక్షణమే పి ఆర్ సి కమిషనర్ నియామకం చేపట్టాలి ● పెండింగ్ డిఎలను సత్వరమే చెల్లించండి ● ఉద్యోగుల అసంతృప్తిని అర్థం చేసుకోండి ● ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలి ● ఏపీ ఎన్జీఓ జేఏసీ ఛైర్మన్ ఎ. విద్యాసాగర్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర పురోభివృద్ధి కోసం తలపెట్టిన పారిశ్రామిక, శాస్త్ర, సాంకేతిక రంగాలలో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రకటించాలని ఏపీ ఎన్జీజీవో జేఏసీ ఛైర్మన్ అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) నూతన ఛైర్మన్ గా ఏకగ్రీవంగా విద్యాసాగర్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా డి వి రమణ ఎన్నిక జరిగింది. ఎన్నిక అనంతరం గురువారం గాంధీ నగర్ లోని ఎన్జీజిఓ హోమ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకగ్రీవంగా తన అభ్యర్థిత్వానికి మద్దతు పలికిన ఏపీటీఎఫ్, ఏపీ యుటిఎఫ్, ఏపీఎస్ఆర్టీసీ, ఎస్ టి యు, పి ఆర్ టి యు, పెన్షనర్స్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం, ఉద్యోగుల సంఘం, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం, ఇంజనీర్ల సంఘం సహా ఇతర సంఘాలకు కృతజ్ఞతలు తెలువుతున్నానన్నారు. ఈ పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా వివిధ రూపాల్లో నష్టపోయిన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో నూతన ప్రభుత్వానికి మద్దతు పలికామన్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సైతం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన ప్రభుత్వానికి ఏడాది కాలం సమయం ఇచ్చామని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వ మాత్రం ఉద్యోగుల సమస్యలపై నిష్క్రియాపరత్వం ప్రదర్శిస్తోందన్నారు. గత ప్రభుత్వంప్రభుత్వ ఉద్యోగులకు 27 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిందని, గత సంవత్సర కాలంలో నూతన ప్రభుత్వం 7500 కోట్ల రూపాయలు ఉద్యోగులకు చెల్లించిందన్నారు. ఇప్పటికీ మూడు డిఏలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని జూలై లో నాల్గవ డి ఏ ప్రకటించాల్సి ఉందన్నారు.కేవలం వైద్య, ఉపాధ్యాయ రంగాలలో ఉన్న పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంలోని కీలకమైన రంగాలలో ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, మొత్తం వాటిని భర్తీ చేయనప్పటికీ ఎంత పని ఒత్తిడిలో నైనా సరే రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిలో కొన్ని ముఖ్యమైన సమస్యలను మరొక్కసారి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ప్రధానంగా నూతన పిఆర్సి కమిషనర్ నియామకం, ౹ా ల మంజూరు, సరెండర్ లీవ్ ల చెల్లింపు, పెన్షనర్లకు గత ప్రభుత్వం చేసిన నష్టాన్ని పూరిస్తూ క్వాంటం పెన్షన్ విధానంలో మార్పులు, ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ఉద్యోగుల నుంచి సేకరిస్తున్న నిధులను సరాసరి ఆసుపత్రుల ఖాతాకు జమ చేసేలా మార్పులు చేయటం, సరెండర్ లీవుల చెల్లింపు వంటి ముఖ్యమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై సంప్రదింపులకు, ఆర్థిక ఆర్థికేతర విషయాలను చర్చించేందుకు ప్రభుత్వంలో ఒక కీలక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ప్రభుత్వ0 దృష్టి సారించుకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఈ నెలలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని చీఫ్ సెక్రటరీ ఇటీవల ఉద్యోగ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారన్నారు. ఏపీ జెఏసి సెక్రెటరీ జనరల్ కే ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ కు ముందు ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి ఓపిఎస్ విధానం అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విధానం దేశంలోని ప్రధాన రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. 2014కు ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఉన్న వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన విధానాలను కొనసాగించి 7వేల అంది కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియ అమలు చేయాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలలో పారదర్శకత పాటించాలన్నారు. గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు కూడా నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు.గత ప్రభుత్వం పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచిందని, కానీ ఈ అవకాశం సహకార, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు వర్తింప చేయలేదన్నారు. వీరికి కూడా 62 సంవత్సరాలకు పదవి విరమణ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు ఇచ్చారన్నారు. పంచాయతీరాజ్ శాఖలో మాత్రం ఈ విధానం అమలు కాలేదని గుర్తు చేశారు. ఈ శాఖలో కూడా క్రమ పద్ధతిలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సత్వరమే స్పందించకపోతే ఉద్యోగ సంఘాలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పలువురు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

### హై కోర్టు తీర్పులపై సోషల్ మీడియాలో ట్రోల్స్

# బెంచ్ పైనే స్పందించిన జడ్జి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీల గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హైకోర్టు న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ఈ వ్యవహారాన్ని అప్పట్లో సీరియస్ గా తీసుకున్న హైకోర్టు.. సీబీఐ విచారణకు కూడా ఆదేశించింది. దీంతో పలువురు నిందితుల్ని అరెస్టులు కూడా చేశారు. అయితే ఇప్పుడు కూటమి సర్కార్ లో మరోసారి ఇలాంటి సీన్ రిపీట్ అవుతోంది. హైకోర్టు న్యాయమూర్తి ఒకరు తాజాగా ఇచ్చిన తీర్పుల్ని సోషల్ మీడియాలో పలువురు ట్రోల్స్ చేస్తున్నారు.తాజాగా వైఎస్ జగన్ రెంటపాళ్ల టూర్ సందర్భంగా నమోదైన కేసులు, వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు సంబంధించిన మరో కేసు, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి నిందితుడిగా ఉన్న కాకినాడ పోర్టు వాటాల వ్యవహారం, అమరావతిపై వ్యాఖ్యలు చేసిన కేసులో నిందితుడు కృష్ణంరాజుకు బెయిల్ వంటి కేసుల్లో నిందితులకు అనుకూలంగా తీర్పులు వచ్చాయి. ఈ తీర్పులన్నీ హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాసరెడ్డే ఇచ్చారు.దీంతో ఆయనపై టీడీపీకి చెందిన పలువురు సానుభూతిపరులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. దీనిపై జస్టిస్ శ్రీనివాసరెడ్డి ఇవాళ మరో కేసు విచారణ సందర్భంగా స్పందించారు. హైకోర్టులో తిరుమల కల్తీ నెయ్యి కేసులో నిందితుల బెయిల్ పై జరుగుతున్న విచారణ సందర్భంగా బెంచ్ పైనే న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రెండు రోజులుగా తనపై ట్రోల్స్ జరుగుతున్నాయని ఇప్పుడు ఈ కేసులో ఉత్తర్వులు ఇచ్చే దీనిపైనా ట్రోల్స్ జరుగుతాయని వ్యాఖ్యానించారు. ఇవి దురదృష్టకరమైన పరిణామాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత కల్తీ నెయ్యి కేసులో నిందితులకు బెయిల్ ఇచ్చారు.

అయితే ఇక్కడ మరో ట్విస్ట్ ఎదురైంది. వైసీపీ నేతలు కాకాణి గోవర్ధన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బెయిల్ పిటిషన్లు కూడా ఆయన బెంచ్ ముందే పెండింగ్ లో ఉన్నాయి. వీటిపై విచారణ వచ్చే వారానికి వాయిదా వేసిన జస్టిస్ శ్రీనివాసరెడ్డి.. వాటిని వేరే బెంచ్ ముందు తేల్చుకోవాలని పిటిషనర్లకు సూచించారు.


## రాష్ట్రంలో పోలీస్ శాఖ మాత్రమే పనిచేస్తున్నది

### కాంగ్రెస్ పాలనపై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫైర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఒక్క రూపాయి అభివృద్ధి జరగలేదు. కానీ, వందలాది కేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. నల్లగొండ జిల్లా చండూరులో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై అనేక అక్రమ కేసులు పెడుతుంది. చండూరు మున్సిపల్ చైర్మన్ ఇల్లు కూల్చి వేశారు. ఇలా కేసులు పెట్టి భయపెట్టి ఓట్లు వేయించుకుందాం అనుకుంటున్నారని మండిపడ్డారు. పనులు లేక బీఆర్ఎస్ చేసిన పనులకే కొత్తగా బోర్డులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా తెచ్చి వేసిన రోడ్డు లేదు. వ్యవసాయరంగం పూర్తిగా నిర్లక్ష్యం అయిందన్నారు. తెలంగాణ వచ్చే నాటికి నల్లగొండ అఖరులో ఉంటే..కెసిఆర్ పాలనలో అగ్రస్థానం లో నిలిచిందని గుర్తు చేశారు. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చేశా. కానీ మళ్లీ కాంగ్రెస్ పాలనలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా వస్తున్నాయని ఆరోపించారు. నిన్నటి రివ్యూ మీటింగ్ లో వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారు. ఇదేం సమీక్షా అని. మంత్రులు మాత్రమే మాట్లాడితే మేం ఎందుకు అని ఎమ్మెల్యేలు అనుకుంటున్నారన్నారు. కొంత మంది ప్రజా ప్రతినిధులు పోలీసుల నుంచి మామూళ్లు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ఉత్తమ్ నీటి పారుదల, సివిల్ సప్లై శాఖ లపై అవగాహన లేదు. కృష్ణా నదితో పాటు గోదావరి జాలలను సైతం ఆంధ్రకు అప్ప జెవుతున్నారు. సీఎం, మంత్రులు కెసిఆర్ను తిట్టడంలోనే పోటీ పడుతున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ నేతలపై, కార్యకర్తలపై అక్రమకేసులు పెడుతున్నారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. సమస్యలపై ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే నా లక్ష్యం

● రేవంతన్నను ఇంకో పదేండ్లు సీఎం చూడాలని అనుకుంటున్నా.. ● నేను బీసీని... బీసీల కోసం కడదాకా కొట్లాడుతా ● బీసీ బిడ్డ పీసీసీ చీఫ్ మహేష్ అన్నకు అండగా నిలుస్తా ● మా సేవలు పార్టీకి అవసరమని మీనాక్షమ్మ చెప్పారు ● సతీమణి, మంత్రి కొండా సురేఖతో కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ భేటీ ● కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః భారత్ జోడో యాత్రతో దేశంలోని ప్రతి పేదవాడి సమస్యలు తెలుసుకుంటూ, ముందుకు కదులుతున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమని తన లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. తాను బీసీనని... బీసీల కోసం కడదాకా కొట్లాడుతా అంటూ ఆయన ప్రకటించారు. తన సతీమణి, రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో, కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై ఆమెకు కొండా దంపతులు సుదీర్ఘంగా వివరించారు. వారు చెప్పిన అంశాలు మీనాక్షి నటరాజన్ సావధానంగా విన్నట్టు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్లగా... అన్ని అంశాలు పరిష్కరిస్తానని సానుకూలంగా మీనాక్షి చెప్పినట్టు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాను అణగారిన వర్గాల కోసం పని చేస్తానని... ఆ వర్గంలో తాను బలమైన నేతను అయిందున అందరూ తన దగ్గరికి వస్తారని చెప్పారు. పేదల సమస్యలు తీర్చుతున్నాను... కాబట్టే జనం తన దగ్గరికి వస్తారని చెప్పుకొచ్చారు. తనకి ప్రజాబలం ఉందని, పనిచేసే వారిపైనే రాళ్ళు వేస్తారని అన్నారు. నడిచే ఎద్దునే పొడుస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా, గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని మీనాక్షితో చెప్పానన్నారు. తమను పార్టీ ఉపయోగించుకోవాలని చెప్పినట్టు వెల్లడించారు. తన సేవలు పార్టీకి అవసరమని మీనాక్షి ఉద్ఘాటించినట్టు వివరించారు. కాంగ్రెస్ పార్టీని బతికించడమే తన ఉద్దేశ్యం అన్నారు. రేవంతన్నను ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటున్నట్టు చెప్పారు.

# బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

● 42% రిజర్వేషన్ల తోనే ఎన్నికలు నిర్వహించాలి ● రాజకీయ పార్టీలు తమ వైఖరి స్పష్టం చేయాలి ● తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్లోని బీసీ భవన్ వద్ద తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేష్, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షుడు జి.అనంతయ్య, రవియాదవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు చట్టపరమైన హామీతో కల్పించాలని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తు, జిల్లా పరిషతలు, మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్లలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానం అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. వాస్తవంగా దాదావు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదు. ప్రతి పక్ష పార్టీలు బి.సి రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంపామన్నారు. దీనిని కేంద్రంకు పంపవలసిన అగ్రామ్ లేదు వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73–74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుందని, అందుకోసం వెంటనే బీసీ రిజర్వేషన్లను పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని రామృకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


DBS

వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం. పూర్తి రుణ మొత్తాన్ని **14.07.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **14.07.2025**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 96737161 | ఇమామ్ చిర్లంక | MACHILIPATNAM | 72.00 | 68.20 |
| 56932589 | శ్రీనివాస రావు చిన్నం | PEDAPULIPAKA | 79.30 | 70.10 |
| 56932631 | వురుకొండ వెంకట సత్య చెన్నకేశవ రావు | PEDAPULIPAKA | 21.10 | 19.00 |
| 69635084 | గంగుల శ్రీనివాస రావు | SULTANNAGARAM GOLLAPALEM | 8.10 | 7.00 |
| 69632491 | కొట్టెడ సాయి కుమార్ | SULTANNAGARAM GOLLAPALEM | 267.30 | 258.90 |
| 14837047 | మణి వినోత్ సుమంత్ | BHAVANIPURAM, VIJAYAWADA | 12.80 | 12.40 |
| 14831389 | శనగపాటి నరేంద్ర దేవ్ | BHAVANIPURAM, VIJAYAWADA | 32.40 | 32.00 |
| 27337064 | చిట్టిపోతుల దుర్గా ఆంజనేయులు | GURUNANAK COLONY, VIJAYAWADA | 17.60 | 17.00 |
| 48234435 | బొక్క సురేష్ | NANDIGAMA | 8.00 | 8.00 |
| 48234903 | షేక్ అదిల్ పాషా | NANDIGAMA | 65.30 | 60.00 |
| 75432853 | కొత్తపల్లి శ్రీనివాస రావు | TADEPALLE | 26.40 | 22.00 |
| 75432747 | సరిపల్లి కిరణ్ | TADEPALLE | 27.70 | 26.50 |

తేది : 02.07.2025
స్థలం : చెన్నై

అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
విజయవాడ
శుక్రవారం
4 జూలై 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## బ్రిక్స్ కరెన్సీకి డాలర్ ని కొట్టే సత్తా ఉందా?

బ్రిక్స్ కరెన్సీ అనేది ఇటీవల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చర్చనీయాంశంగా మారిన అంశం. ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ డాలర్ ఆధిపత్యం ఉన్న నేప థ్యం లో, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించేం దుకు ప్రయత్నాలు మొదలుపెట్టాయి. ముఖ్యంగా బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా కలిపి ఏర్పరిచిన బ్రిక్స్ సమాఖ్య, అంతర్జాతీయ లావాదేవీల్లో డాలర్పై ఆధారపడకుండా ఉమ్మడి కరెన్సీని ప్రవేశపెట్టాలని భావిస్తోంది. దీనివల్ల సభ్యదేశాల మధ్య వాణిజ్యం మరింత మెరుగవుతుంది, అలాగే అమెరికా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం ఏర్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా డాలర్పై పెరిగిన అసహనం ఈ పరిణామానికి ప్రధాన కారణం. అమెరికా తన ఆర్థిక శక్తిని ఉపయోగించి ఇతర దేశాలపై ఆంక్షలు విధించడం, రాజకీయ ఒత్తిళ్లు పెంచడం వంటివి అభివృద్ధి చెందుతున్న దేశాలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. రష్యాపై అమెరికా విధించిన ఆర్థిక ఆంక్షలు, చైనా వ్యాపారంపై అమెరికా పరిమితులు విధించడం, ఇతర దేశాలకు ముద్రాస్ఫీతి, వడ్డీ రేట్ల భారం పెరగడం వంటి పరిణామాలు డాలర్పై నిరసనకు దారితీశాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల వాణిజ్య లోటు, అప్పు భారం డాలర్ ఆధిపత్యంతో పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బ్రిక్స్ కరెన్సీ రూపకల్పనకు బ్రిక్స్ దేశాలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సుమారు నలభై శాతం ఈ దేశాలకు చెందుతుంది. అంతేకాదు, ప్రపంచ స్థాయిలో వాణిజ్యం, పారిశ్రామికీకరణ, సాంకేతిక రంగాల్లో బ్రిక్స్ దేశాలు ముందుంటున్నాయి. దీనితో పాటు, రష్యా మరియు చైనా బ్రిక్స్ కరెన్సీ ఏర్పాటుకు మరింత ప్రోత్సాహం ఇస్తున్నాయి. రష్యా మీద అమెరికా ఆంక్షలు పెరిగిన నేపథ్యంలో రష్యా డాలర్పై ఆధారపడటం తగ్గించాలని చూస్తోంది. చైనా ఇప్పటికే యాన్ ఆధారిత లావాదేవీలను పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. భారతదేశం సహా ఇతర బ్రిక్స్ దేశాలు తమ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని మెరుగుపర్చుకోవాలని భావిస్తున్నాయి.

ఇది సాధ్యపడేందుకు బ్రిక్స్ సభ్యదేశాలు ఏర్పరచుకున్న న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తోంది. 2014లో స్థాపించిన ఈబ్యాంక్ అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రధానంగా పనిచేస్తోంది. ఇప్పుడు ఈ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరెన్సీ అమలుకు అవసరమైన విధానాలను రూపొందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ బ్యాంక్ ద్వారా సభ్యదేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్యం, ముడిసరుకుల కొనుగోళ్లు తమ కరెన్సీలో జరగేలా ప్రోత్సహించనున్నారు. అయితే దీనికొన్ని సవాళ్లూ ఉన్నాయనిపిస్తుంది. సభ్యదేశాల మధ్య ఆర్థిక అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చైనా ప్రభావాన్ని ఇతర దేశాలు ఎంతవరకు అంగీకరిస్తాయన్నది సందేహమే. అంతేకాదు, అంతర్జాతీయంగా బ్రిక్స్ కరెన్సీపై విశ్వాసం పెరగాలి. దీనికోసం అంతర్జాతీయ మార్కెట్లలో ఇది స్థిరంగా ఉండాలని, వర్తకాల్లో సులభంగా వినియోగించదగినదిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ కూడా ఆసక్తికర అంశంగా మారింది. ఈ బ్యాంక్ ముఖ్యంగా ఆసియా దేశాల అభివృద్ధి కోసం పనిచేస్తోంది. అయితే ఇందులో అమెరికా, జపాన్ వంటి దేశాల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. కనుక న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పడే బ్రిక్స్ కరెన్సీకి ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ మద్దతు అందిస్తుందా అనే విషయంపై స్పష్టత లేదు. కానీ ఆసియా దేశాలు బ్రిక్స్ కరెన్సీ వైపు మొగ్గు చూపితే, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వ్యూహాన్ని పునర్విమర్శించవలసి రావొచ్చు. ఈ నేపథ్యంలో బ్రిక్స్ కరెన్సీ తక్షణమే డాలర్ను ఓడించే అవకాశం తక్కువే. కానీ దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించే దిశగా ఇది ముఖ్యమైన దశ కావొచ్చు. బ్రిక్స్ దేశాలు తమ మధ్య సామరస్యంతో పనిచేస్తే, అమెరికా ఆధిపత్యానికి గట్టి పోటీగా నిలవగలిగితే, అంతర్జాతీయంగా కొత్త ఆర్థిక సమతుల్యత ఏర్పడే అవకాశం ఉంది. బ్రిక్స్ కరెన్సీ పట్ల అన్ని దేశాల్లో విశ్వాసం పెరిగితే, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిగా మారనుంది. అందుకోసం బ్రిక్స్ సభ్యదేశాలు దీర్ఘకాల వ్యూహాలతో ముందుకెళ్లాలి. అంతర్జాతీయ మార్కెట్ల లో విశ్వాసం సంపాదించాలి. ప్రపంచ దేశాలు ఈ కరెన్సీని స్వీకరించేలా నమ్మకం కల్పించాలి. అప్పుడే బ్రిక్స్ కరెన్సీ నిజమైన ప్రత్యామ్నాయంగా ఎదగ గలదు. నేటి పరిస్థితిలో బ్రిక్స్ కరెన్సీ అమలులోకి రావడం సాధ్యపడితే ప్రపంచ ఆర్థిక రంగంలో పెను మార్పులకు దారితీయగలదు. ఇది అమెరికన్ డాలర్ ఆధిపత్యాన్ని ప్రత్యక్షంగా కుదించే అవకాశం కలిగి ఉంటుంది. ప్రస్తుతం బ్రిక్స్ దేశాలు అధిక శాతం వాణిజ్యాన్ని డాలర్ ఆధారంగా నిర్వహిస్తున్నాయి. అయితే న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ మార్గదర్శనంలో సభ్యదేశాల మధ్య తమ సొంత కరెన్సీ ద్వారా లేదా బ్రిక్స్ ఉమ్మడి కరెన్సీ ద్వారా లావాదేవీలు జరిపేందుకు చర్యలు తీసుకుంటే అమెరికా ఆర్థిక ప్రభావాన్ని నిరోధించగలుగుతారు.

దీనివల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలకు గణనీయమైన లాభాలు ఉంటాయి. ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్య నిల్వలపై అధిక ఒత్తిడి తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్లలో ఎగుమతి దిగుమతులు మరింత సులభతరం అవుతాయి. తద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక స్వాతంత్ర్యం పెరుగుతుంది. ఇది కేవలం ఆర్థిక రంగానికే కాకుండా రాజకీయంగా కూడా ప్రభావం చూపుతుంది. అమెరికా విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుంచి దేశాలు బయటపడతాయి. అంతేకాదు, బ్రిక్స్ కరెన్సీ ద్వారా ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నూతన సమతుల్యత ఏర్పడుతుంది. అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఒక వేదికగా ఉపయోగించుకోవచ్చు. ఇది చాలా వరకు రాజకీయం, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో బ్రిక్స్ దేశాల బలం పెరగడానికి దోహదం చేస్తుంది. గణాంకాల పరంగా పరిశీలించినప్పుడు బ్రిక్స్ దేశాల వృద్ధి రేట్లు, వాణిజ్య పరిమాణాలు, మూలధన పెట్టుబడుల వృద్ధి, ముడి సరుకుల ఉత్పత్తి రంగాల్లో ఈ దేశాలు గణనీయమైన వృద్ధి సాధిస్తున్నాయి. ముఖ్యంగా చైనా, ఇండియా వంటి దేశాలు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలుగా నిలిచాయి. వీటికి తోడు రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలు సహజ వనరుల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇది బ్రిక్స్ కరెన్సీ ప్రాధాన్యతను మరింత పెంచే అంశం. చరిత్రను పరిశీలించినప్పుడు గతంలో ఐరోపా యూనియన్ దేశాలు యూరో అనే ఉమ్మడి కరెన్సీని ప్రవేశపెట్టిన విధానం కూడా బ్రిక్స్ కరెన్సీకి ప్రేరణగా చెప్పొచ్చు. అయితే యూరో కరెన్సీ కొనసాగుతున్నప్పటికీ, కొన్ని సమస్యలు ఎదురైన సందర్భాలు ఉన్నాయి. ఈ అనుభవాలను పరిగణలోకి తీసుకుని బ్రిక్స్ దేశాలు ముందుచేయాలి. అంతేకాదు, బ్రిక్స్ కరెన్సీ వృద్ధికి సాంకేతిక ప్రగతి ఎంతో అవసరం. డిజిటల్ కరెన్సీ రూపంలో, బ్లాక్చెన్ ఆధారంగా, సురక్షితమైన లావాదేవీల మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తే, బ్రిక్స్ కరెన్సీపై అంతర్జాతీయ స్థాయిలో విశ్వాసం పెరగగలదు. మొత్తానికి చెప్పాల్సిందేమంటే, బ్రిక్స్ కరెన్సీ ఆవిష్కరణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సమతుల్యంగా మార్చే దిశలో మొదటి అడుగు. ఇది తక్షణమే ఫలితాలు ఇవ్వకపోయినా, దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక రాజకీయాల్లో కీలక మార్పులను తీసుకురావొచ్చు. సభ్యదేశాలు సామరస్యంతో, ఆర్థిక సుదృఢతతో, సాంకేతిక ఆధునీకరణతో ముందుకు సాగితే, న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ వేదికగా బ్రిక్స్ కరెన్సీ ప్రపంచానికి విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా నిలవనుంది. తద్వారా అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించడమే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాలకు నూతన ఆర్థిక శక్తి, స్వాతంత్ర్యం లభించనుంది.



## చరిత్ర సృష్టించిన దౌత్య విజయం

■ దేశ సంప్రదాయాలు తత్త్వశాస్త్ర విధానాలపై విదేశాలకు అవగాహన ■ పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలతో భారత్ సహజీవనం నెహ్రూ ఉద్దేశ్యం ■ కెన్నెడీ అధ్యక్షుడయ్యాక క్రమంగా భారత్ పట్ల మారిన అమెరికా వైఖరి ■ బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్ తో యుద్ధం చేయాల్సి పరిస్థితి భారత్ ది ■ పెహల్గామ్ ఉదంతం తో 'ఆపరేషన్ సిందూర్' కు దారితీసిన పరిస్థితులు



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఏపి శాసనమండలి

ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పాలన్న పరమాశయంతో 'పంచశీలాలు' రూపొందించిన దేశం భారత్. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశ తొలి ప్రధాని జవహర్లాల్నెహ్రూ విదేశాంగ వ్యవహారాల శాఖను తన వద్దనే ఉంచుకొన్నారు. భారతదేశ సంప్రదాయాలు, చరిత్ర, తత్త్వశాస్త్ర విధానాలను విదేశాలకు తెలియజెప్పి సమభావం, పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలతో భారత్ సహజీవనం చేయాలనుకొంటున్నట్లు నెహ్రూ పలు అంతర్జాతీయ వేదికలపై నుంచి చెప్పేవారు. ఇందుకు అనుగుణంగానే ఏ దేశానికి అనుకూలం కాని తటస్థ వైఖరిని భారతదేశం అనుసరించింది. ఏ కూటమితోనూ పొత్తు కుదుర్చుకోకుండా తటస్థంగా ఉన్న దేశాలే ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని సృష్టించగలవని ప్రధాని నెహ్రూ తరచుగా చెప్పేవారు. అయితే, తొలుత నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానం విమర్శల పాలైంది. అనివార్యంగా.. సాంకేతిక పరిజ్ఞానం కోసం సోవియేట్ రష్యాతో చెలిమి చేయాల్సి రావడం వల్ల.. చాలా కాలం అమెరికాలోని అధికార వర్గాలు భారతదేశం పట్ల విరోధభావాన్ని ప్రకటించాయి. అంతేకాకుండా శాంతికి, ప్రజాస్వామ్యానికి మరోరూపం అంటూ అమెరికా పాకిస్థాన్ను భుజాలకెత్తుకొని మోసింది. అయితే.. కెన్నెడీ అధ్యక్షుడయ్యాక భారత్ పట్ల అమెరికా వైఖరి క్రమంగా మారుతూవచ్చింది. భారతదేశం అనుసరించే తటస్థ వైఖరి శక్తివంతమైనదనీ, భారతీయులు ప్రచ్ఛన్నయుద్ధంలో సంబంధం పెట్టుకొనకపోయినా శాంతికి, స్వాతంత్ర్యానికి బద్ధులై ఉంటారని జాన్.ఎఫ్.కెన్నడీతోసహా నాటి పలువురు దేశాధినేతలు భారత్ అనుసరించిన విదేశాంగనీతిని కొనియాడారు.

అయితే, పండిట్ నెహ్రూ తర్వాత దేశానికి ప్రధానులైన లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీ అదే పథంగాను అనుసరించారు. ప్రపంచంలోని చిన్న దేశాలు, బలహీన దేశాలు, అభివృద్ధి చెందుతున్న తృతీయ దేశాలు.. తప్ప ని సరిగా అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సహాయం లేకుండా తమంతట తాముగా అభివృద్ధి చెందలేవు కనుక.. ఆనాడు మూడు శక్తివంతమైన పక్షాలుగా విడిపోయి ఉన్న ఉత్తర అమెరికా, యూరప్, సోవియెట్ యూనియన్ల సహాయ సహకారాలు పొందడం అవసరమని, ఏదో ఒక పక్షంలో చేరితే, మిగతా రెండు పక్షాల నుండి దూరం కావాల్సి వస్తుందని, అలాకాక తటస్థంగా ఉన్నప్పుడు ఆ పక్షాల మధ్య పరస్పరం ఉన్న వైరుధ్యాలకు సంబంధం లేకుండా ఈ దేశాలు అందరి సహాయ సహకారాలు పొందవచ్చునని 'పండిట్ నెహ్రూ' సూత్రీకరించిన 'తటస్థత'కు అనేక దేశాలు ఆమోదం తెలిపాయి. పండిట్ నెహ్రూ, నాటి ఈజిప్ట్ ప్రధాని నాసర్, నాటి యుగోస్లేవియా మార్షల్ టోల చొరవ కారణంగానే అలీన దేశాల కూటమి (నాన్ అలైన్డ్ నేషన్స్) ఏర్పడింది. ఆ తర్వాత పలు దశాబ్దాలపాటు కూటమిలోని దేశాలు.. అన్ని పక్షాలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొని.. వాటి సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలోకి వడివడిగా ముందుకెళ్లాయి.

పండిట్ నెహ్రూను, గాంధీజీని రాజకీయంగా వ్యతిరేకించే వారు.. ఇప్పటికీ వారి ద్దరి కారణంగానే దేశ విభజన జరిగిందని, పాక్ ఆక్రమిత కాశ్మీర్కు ఆస్కారం కలిగిందని విమర్శిస్తూ ఉంటారు. అదే సమయంలో, సర్దార్ వల్లభాయ్పటేల్ కనుక దేశానికి తొలి ప్రధాని అయ్యుంటే.. పాకిస్థాన్ ఏర్పడి ఉండేదికాదన్న వాదనను ఇప్పటికీ తెస్తుంటారు. ఆ అంశాన్ని పక్కనపెడితే.. నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానానికి సర్వత్రా ఆమోదం లభించిందనే చెప్పాలి. 1977లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన జనతాపార్టీ నుంచి ప్రధాని అయిన మెరార్జీదేశాయ్, ఆ తర్వాత మళ్లీ శ్రీమతి గాంధీ, రాజీవ్గాంధీ, వి.పి.సింగ్, పి.వి. నరసింహారావు, అటల్ బిహారీవాజ్పేయి నుంచి.. నేటి ప్రధాని నరేంద్రమోదీ వరకు అనుసరించే విదేశాంగ నీతిలో పెద్దగా మార్పులేదు. వారందరూ కూడా నెహ్రూ బాటలోనే తటస్థ వైఖరినే అనుసరించడం విశేషంగా చెప్పాలి. ఆ కారణంగానే నేడు భారత్ అన్ని దేశాలతో సవ్యమైన ఆర్థిక, వాణిజ్య, దౌత్య సంబంధాలను ఏర్పర్చుకోగలిగింది. కాగా, దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లిన పరిస్థితులలో రాజకీయాలకు అతీతంగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకత్రాటిపై రావడం కూడా గతం నుంచి వస్తోంది. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్తో యుద్ధం చేయాల్సి వచ్చినపుడు దేశం యావత్తూ ఒక్క గొంతుకగా మారింది. రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావులు దేశ ప్రధానులుగా ఉండగా, యునైటెడ్ నేషన్స్ సదస్సులలో పాల్గొన్న భారత్ దౌత్య బృందానికి నాటి విపక్షనేతగా ఉన్న అటల్ బిహారీవాజ్పేయియే నేతృత్వం వహించారు. వాజ్పేయి ప్రధానిగా ఉండగా పాకిస్థాన్కు దగ్గరవ్వడానికి కృషి చేసినప్పుడు ఆయనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అలాగే, కార్గిల్ యుద్ధం చేయాల్సివచ్చినపుడు జాతి అంతా ఒక్కటైంది. స్వల్ప విభేదాలు మినహాయిస్తే.. పొరుగుదేశం పాకిస్థాన్ పాల్పడే క్రాస్బోర్డర్ టెర్రరిజంను ఖండించడంలో రెండో మాట లేకుండా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వారికి మద్దతు తెలుపుతున్నాయి.

తాజాగా, ప్రధాని నరేంద్రమోదీ పెహల్గామ్ ఉదంతంలో 'ఆపరేషన్ సిందూర్' నిర్వహణకు దారితీసిన పరిస్థితులుబీ తదనంతరం మే 10న కాల్పుల విరమణ.. ఒకవేళ మళ్లీ పాకిస్థాన్ కనుక భారత దేశంలో ఉగ్రవాద చర్యలకు ఊతం ఇచ్చినట్లయితే ఏవిధంగా జవాబు చెప్పాలనుకొంటుందో ప్రపంచ దేశాలకు వివరించేందుకు అధికార, విపక్ష ఎంపీలతో ఏర్పాటు చేసిన ఏడు అఖిల పక్షాల బృందాలను 33 దేశాలకు పంపడం.. భారత్ దౌత్యనీతిలో సాధించిన గొప్ప విజయంగా పేర్కొనవచ్చు. ప్రారంభంలో అఖిలపక్ష బృందాల కూర్పులో వివిధ రాజకీయ పార్టీల నడుమ అభిప్రాయ బేధాలు పొడసూపిన మాట నిజమే అయినా, ఆ తర్వాత అన్నీ సర్దుకొని.. ప్రభుత్వం, ప్రజలు ఆశించిన లక్ష్యాలు నెరవేరడం చెప్పకోదగ్గ విశేషం. భారత అఖిలపక్ష బృందాలు పర్యటించిన దేశాలలో కొన్ని పాకిస్థాన్కు అనుకూలంగా ఉండి పాకిస్థాన్ పాటపాడేవి కూడా ఉన్నాయి. అయితే, దేశ విభజన నాటి నుండి నేటి వరకు పాకిస్థాన్ పాల్పడుతున్న ఉగ్రవాద చర్యలు.. 1999లో కార్గిల్ ఉదంతం, 2001లో భారత పార్లమెంట్పై జరిగిన ఉగ్రవాదదాడి, కాందహార్ విమాన హైజాక్, 2008లో ముంబాయి మారణ కాండ మొదలుకొని 'పూరి' ఉదంతం, పెహల్గామ్ దుర్ఘటనతోసహా ఎప్పుడెప్పుడు భారత్పై పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిందో సమగ్రంగా వివరించారు.

నిజానికి, ప్రధాని నరేంద్రమోదీ ఈ చొరవ చూపడం ద్వారా రెండు విజయాలు సాధించారని చెప్పాలి. ఒకటి.. ప్రపంచ దేశాలకు పాకిస్థాన్ ఉగ్రవాద రూపాన్ని నగ్నంగా బహిర్గతం చేసి అంతర్జాతీయంగా ఏకాకిని చేయడంబీ రెండు.. మళ్లీ దాడి చేసే దుస్సాహసానికి ఒడిగడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పాకిస్థాన్కు గట్టిగా వార్నింగ్ ఇవ్వడం. భారత్ అఖిలపక్ష బృందాలకు నేతృత్వం వహించిన శశిథరూర్, బైజయంత్పాండా, అసదుద్దీనఒవైసీ, కనిమొళి వంటివారు విదేశీ వేదికలపై ఎటువంటి శషభిషలు లేకుండా భారత్ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. "ఏ ఒక్కరూ పాకిస్థాన్లో ఉండి సరిహద్దు దాటివచ్చి భారతీయులను చంపుతామంటే ఊరుకోబోం. అటువంటివారు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదు. మేము ఉగ్రవాదులకు, వారికి ఆశ్రయం కల్పిస్తున్న పాకిస్థాన్కు ఒక్కటే చెబుతున్నాం. మీరు ప్రారంభిస్తే.. మేము సమాధానం ఇచ్చాం. ఇది ఆరంభం మాత్రమే". కాగా, ఉగ్రవాదంపై భారత్ జరిపే పోరాటానికి మద్దతుగా నిలుస్తామని రష్యా, జపాన్ వంటి దేశాలు విస్పష్టమైన హామీ ఇవ్వడం విశేషం. 'ఆపరేషన్ సిందూర్' ఉద్దే శాల్ని చాటిచెప్పి.. ఆయా దేశాల మద్దతు కూడగట్టడంలో మన ఎంపీలు సమర్థవంతంగా వ్యవహరించారు. దేశ భద్రత, సమగ్రతకు ముప్పువాటిల్లే సమయంలో సంకుచిత రాజకీయాలకు తావులేదని వారు స్పష్టం చేశారు. భారత్ ఏనాడూ ఎవ్వరిమీద కాలుదువ్వలేదని, పైగా విపత్కర సమయాల్లో పొరుగు దేశాలకు అండగా నిలబడి సాయం చేసిన వైనాన్ని సమగ్రంగా వివరించారు. నిజానికి, భారత్ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశ విదేశాంగ విధానంలో అవలంభించిన 'తటస్థత' కారణంగానే నేడు పాకిస్థాన్ మినహా అన్ని దేశాలతో.. వాటి మధ్యనున్న వైరుధ్యాలకు అతీతంగా భారత్ సన్నిహితం కాగలిగింది. వాటి సహాయ సహకారాలతో ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగగలుగుతోంది. 'భిన్నత్వంలో ఏకత్వమే మా బలం' అని భారత్ విశ్వవేదికలపై సగర్వంగా చాటుకోగలుగుతోంది. అయితే.. ఆనాడు నెహ్రూ వేసిన పునాదిపై.. తర్వాతి కాలంలో దేశ ప్రధానులుగా ఉన్నవారు, నేటి ప్రధాని నరేంద్రమోదీ దేశ దౌత్య విధానాన్ని, విదేశీ వ్యవహారాలను ఎటువంటి రాజీధోరణి లేకుండా మరింత సుదృఢం చేయడం ఎంతైనా అభినందనీయం. ఇదేవిధంగా దేశంలో వివిధ రాజకీయ పార్టీల మధ్య కొన్ని కీలకాంశాలలో ఏకాభిప్రాయం కుదిరితే.. భారతదేశం మరింత వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోగలదు.

## బిగ్ అండ్ బ్యూటిఫుల్ ?

■ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ట్రంప్ నిర్ణయాలు ■ భారీ పన్ను తగ్గింపు, సంక్షేమ ఖర్చుల కోతల తో సతమతం ■ అమెరికా మౌలిక రంగాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంగా అమెరికా సర్కారు ■ ధనికులకు, పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు అధిక ప్రయోజనం ■ రాజకీయ స్థాయిలో కూడా ఈ బిల్లుపై తీవ్ర విమర్శలు



తేజస్వి
హైదరాబాద్

ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ఇటీవల అమెరికా తీసుకున్న పన్ను విధాన మార్పులు, బ్రిటన్ తీసుకున్న సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన భారీ పన్ను తగ్గింపు, సంక్షేమ ఖర్చుల కోతల బిల్లును అమెరికా సెనేట్ గతంలో ఆమోదించింది. ఈ పరిణామాలు అమెరికాపై మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపనున్నాయి.

అమెరికాలో ట్రంప్ 'బిగ్, బ్యూటిఫుల్ బిల్' పేరిట తీసుకువచ్చిన ఈ బిల్లు పన్ను తగ్గింపులు, రక్షణ ఖర్చుల పెంపు, సామాజిక సంక్షేమ పథకాలకు కోతల వంటి అంశాలను కలిగి ఉంది. ముఖ్యంగా 2017లో ట్రంప్ ప్రవేశపెట్టిన పన్ను రాయితీలను శాశ్వతంగా కొనసాగించేందుకు దీన్ని రూపొందించారు. ఇందులో సరిహద్దు భద్రత, సైన్యం, ఎనర్జీ ప్రాజెక్టులకు భారీగా ఖర్చు పెంచుతున్నారు.

ఈ బిల్లులో ప్రధానంగా 4.5 ట్రిలియన్ డాలర్ల విలువైన పన్ను తగ్గింపులు ఉన్నాయి. కార్పొరేట్ పన్నును 35 శాతం నుంచి 21 శాతానికి తగ్గించడం ద్వారా పెద్ద కంపెనీలకు మేలు జరిగింది. ఇది ముఖ్యంగా మల్టినేషనల్ కంపెనీలకు లాభదాయకమైంది. దీనివల్ల అమెరికాలో ఉత్పత్తి, సేవల రంగాలు గణనీయంగా వృద్ధి చెందే అవకాశముందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. మధ్య తరగతి ప్రజలకు పన్ను మినహాయింపులు ఇచ్చారు. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించారు. ఇది చిన్న పరిశ్రమలకు ఊపిరి పోసే విధంగా ఉందని ప్రభుత్వం వెల్లడించింది.

అంతేకాకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం జరిగింది. రహదారులు, వంతెనలు, విమానాశ్రయాలు, ఓడరేవులు వంటి ప్రాజెక్టులకు డబ్బు కేటాయించి అమెరికా మౌలిక రంగాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికాలోని సంస్థలను దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు, కొత్త ఉద్యోగాలను సృష్టించేందుకు ఈ బిల్లుతో అనేక ప్రోత్సాహకాలను అందించారు.

ఈ బిల్లుతో అమెరికా ఆర్థిక వ్యవస్థపై తక్షణ లాభాలు కనిపించాయి. కొన్ని పరిశ్రమలు వృద్ధి చెందాయి. పెట్టుబడులు పెరిగాయి. ఉద్యోగావకాశాలు తాత్కాలికంగా మెరుగయ్యాయి. అయితే దీర్ఘకాలంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశముంది. ప్రభుత్వ ఆదాయంలో తగ్గుదల వల్ల బడ్జెట్ లోటు పెరిగింది. అప్పుల భారం ఎక్కువైంది. సామాజిక రంగాలకు నిధులు తగ్గిపోయే అవకాశం కనిపిస్తోంది.

ఈ బిల్లుతో సామాజికంగా కూడా తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. ధనికులకు, పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు అధిక ప్రయోజనం దక్కే అవకాశాలు ఎక్కువ. మధ్యతరగతి, పేద ప్రజలకు పరిమిత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయి. దీనివల్ల సమాజంలో అసమానతలు పెరిగే ప్రమాదం తలెత్తింది. పేద ప్రజలకు మౌలిక అవసరాల కోసం ప్రభుత్వం వ్యయం చేయాల్సిన నిధులు తగ్గిపోవడం వల్ల వృద్ధుల పెన్షన్లు, ఆరోగ్య రంగం, విద్యా రంగంపై ప్రభావం పడింది.

రాజకీయ స్థాయిలో కూడా ఈ బిల్లుపై తీవ్ర విమర్శలు, ప్రతిస్పందనలు వచ్చాయి. రిపబ్లికన్ పార్టీ దీనిని అభివృద్ధికి దోహదపడే సంస్కరణగా అభివర్ణించింది. అయితే డెమొక్రాట్లు దీన్ని సామాజిక సమానత్వాన్ని దెబ్బతీసే విధానంగా విమర్శించారు. పన్ను తగ్గింపులు కొద్ది మందికే ప్రయోజనం చేకూరుస్తున్నాయని, ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా తగ్గిస్తున్నాయని డెమొక్రాట్లు ఆరోపించారు. ఈ బిల్లును రాజధాని వర్గాలకు లాభదాయకంగా రూపొందించారని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు.

ఈ భారీ బిల్లుతో అమెరికాలో తాత్కాలికంగా వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు పెరిగినా, దీర్ఘకాలంలో అప్పు భారం, సామాజిక అసమానతలు వంటి సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా దీని ప్రభావం గణనీయంగా ఉండటమే కాక, ఇతర దేశాలు కూడా తమ విధానాలను ఈ నేపథ్యంలో మలుచుకునే పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడి చరిత్ర, సామాజిక పరిస్థితులపై ప్రభావం కొనసాగుతుంది. ముమ్మందు ట్రంప్ ప్రభుత్వం ఈ విధానాన్ని మరింత ఎలా రూపుదిద్దుకుంటుందో ఆసక్తిగా చూడాల్సిందే.

ఈ బిల్లును నాన్-పార్టిసన్ కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అధ్యయనం చేసింది. వారి అంచనా ప్రకారం, ఈ బిల్లు అమలవుతే అమెరికా అప్పు వచ్చే 10 సంవత్సరాల్లో రూ. 3.3 ట్రిలియన్ పెరుగుతుంది. ఇప్పటికే అమెరికా అప్పు మొత్తం రూ. 36.2 ట్రిలియన్. మరోవైపు, పన్ను తగ్గింపుల రూపంలో రూ. 4.5 ట్రిలియన్ రాయితీలు ఇవ్వబోతున్నారు.

2017లో 'టాక్స్ కట్ అండ్ జాబ్స్ యాక్ట్' ద్వారా ట్రంప్ ప్రభుత్వం అన్ని వర్గాల పన్ను చెల్లింపుదారులకు తగ్గింపులు ఇచ్చింది. అయితే వాటి ప్రధాన లాభం అధిక ఆదాయ వర్గానికే చేరింది. ప్రస్తుతం అవి ముగిసే గడువు సమీపిస్తోంది. కాబట్టి వాటిని శాశ్వతంగా కొనసాగించేందుకు ఈ కొత్త బిల్లు అవసరం. ఇందులో అదనంగా మరిన్ని తగ్గింపులు ఉన్నాయి. 'సాల్ట్ డిడక్షన్' పేరిట రాష్ట్ర, స్థానిక పన్నులను ఫెడరల్ ట్యాక్స్ నుండి మినహాయించుకునే అవకాశాన్ని రూ. 10,000 నుండి రూ. 40,000కు పెంచుతున్నారు. అలాగే టిప్పులు, ఓవర్టైమ్ ఆదాయాన్ని మినహాయించుకునే అవకాశం ఉంది.

పిల్లల పన్ను రాయితీ ఈ బిల్లు ద్వారా రూ. 2,000 నుంచి రూ. 2,200కు పెరుగుతుంది. ఇది చట్టం కానిపోతే 2026లో రూ. 1,000కు తగ్గుతుంది. సరిహద్దు భద్రత కోసం రూ. 350 బిలియన్ కేటాయించారు. ఇందులో రూ. 46 బిలియన్ గోడ నిర్మాణానికి, రూ. 45 బిలియన్ వలసదారుల నిర్బంధ కేంద్రాలకు, అదనంగా 10,000 ఐసీఈ ఏజెంట్ల నియామకానికి ఖర్చు అవుతుంది.

ఈ మొత్తం ఖర్చు భారాన్ని తట్టుకోవడం కోసం మెడికేడ్, ఆహార సహాయం వంటి పథకాలను కుదించేందుకు రిపబ్లికన్లు యోచిస్తున్నారు. ప్రస్తుతం 71 మిలియన్ మంది మెడికేడ్ మీద, 40 మిలియన్ మంది స్నాప్ మీద ఆధారపడి జీవిస్తున్నారు. కొత్త బిల్లుతో 2034 నాటికి 11.8 మిలియన్ మంది ఆరోగ్య బీమా కోల్పోతారని అంచనా.

శుభ్రమైన శక్తి ప్రాజెక్టులకు ఇస్తున్న పన్ను రాయితీలను బలహీనపరచేలా ఈ బిల్లు రూపొందించబడింది. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ఇచ్చే రాయితీలు ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగుస్తాయి. అప్పు పరిమితిని రూ. 5 ట్రిలియన్ పెంచే ప్రణాళిక ఉంది. యేల్ యూనివర్సిటీ బడ్జెట్ ల్యాబ్ అధ్యయనం ప్రకారం, అధిక ఆదాయ వర్గానికి ఈ బిల్లుతో ఎక్కువ లాభం, తక్కువ ఆదాయ వర్గానికి నష్టమే. పేదల ఆదాయం 2.5% తగ్గుతుందని, సంపన్నుల ఆదాయం 2.2% పెరుగుతుందని అంచనా.

ఈ విధానానికి మద్దతు ఇవ్వనివారు దీన్ని ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుందిగా చెబుతున్నారు. విమర్శకులు దీని ద్వారా అమెరికాలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతాయని హెచ్చరిస్తున్నారు. మధ్యతరగతి, పేద ప్రజలకు దీర్ఘకాలిక నష్టాలు ఉంటాయని చెబుతున్నారు.

బ్రిటన్లో కూడా ఇటువంటి సంస్కరణలు చేపట్టారు. బ్రెగ్జిట్ అనంతరం ఆర్థిక వ్యవస్థను నిలబెట్టేందుకు పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పరచాలని భావించారు. సంపన్నులకు పన్ను తగ్గింపులు, సామాజిక సంక్షేమ ఖర్చుల కోతలే దానికి మార్గం అన్నారు. అయితే ఇది అక్కడ కూడా సామాజిక అసమానతలను పెంచే అవకాశాలు ఉన్నాయి.

ఈ పెద్ద దేశాల చర్యలు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించబోతున్నాయి. పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడితే ఆర్థిక రంగాలలో కొంత వృద్ధి కనిపించవచ్చు. కానీ దీర్ఘకాలంలో సామాజిక అసమానతలు పెరిగితే రాజకీయ అస్థిరతలు, ప్రజా అసంతృప్తి పెరుగుతాయి. కాబట్టి ఇటువంటి విధానాలను సమతుల్యంగా, అన్ని వర్గాలకు ప్రయోజనం కలిగేలా అమలు చేయాలి. లేకపోతే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ ప్రభావాలు తీవ్రమవుతాయి.

ముగింపుగా చెప్పాల్సిన విషయం ఏమంటే, పెద్ద దేశాల్లోని సంపన్న వర్గాలకు మాత్రమే ప్రయోజనం కల్పించే విధానాలు తక్షణ ప్రయోజనాలను కలిగించినా, దీర్ఘకాలికంగా సమాజానికి హానికరమే. సామాజిక సమతుల్యత, ఆర్థిక స్థిరత్వం, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఈ విధానాలు రూపకల్పన కావాలి. లేకపోతే ప్రపంచంలోనే ఆర్థిక అసమానతలు, రాజకీయ సంక్షోభాలు తీవ్రతరం

## కబ్జాకు ప్రయత్నిస్తే కటకటాలే!

'సార్ మా భూమిని గూండాలు కబ్జా చేశారు. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మేం పేదోళ్లం. మాకు న్యాయం చేయండి' అంటూ గతంలో ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే.. 'ఇది సివిల్ కేసు. కోర్టుకు వెళ్లి తేల్చుకోండి. ఇందులో మేమేం చేయలేం' అంటూ పోలీసులు తప్పించుకునేవాళ్లు. కొందరు తమను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బుల కోసం బెదిరిస్తున్నారని కంప్లయింట్ ఇస్తే.. 'మమ్మల్నేం చేయమంటారు' అని జవాబిచ్చేవారు. రౌడీల బెదిరింపులపై సమాచారమిచ్చినా లైట్ తీసుకునేవారు. కానీ ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్ వచ్చాక పరిస్థితి మారింది. ఆయన ఆదేశాలతో పోలీసులు యాక్టివ్ అయ్యారు. సివిల్ కేసులు అని తప్పించుకోకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అన్నీ పరిశీలించి.. అక్రమార్కులపై కేసులు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపుతున్నారు. దీంతో సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**'రియల్'.. గుభేల్! :** మొన్నటి వరకు కబ్జాల పర్వం కొనసాగించిన 'రియల్' అక్రమార్కుల ఇష్టారాజ్యానికి అఖిల్ మహాజన్ వచ్చాక బ్రేక్ పడింది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల కబ్జా చేస్తున్న, అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న కొంత మందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో రియల్ ఎస్టేట్ లో అక్రమాలు చేసి కోట్లు సంపాదించిన వారి గుండెలు ఇప్పుడు గుభేల్ మంటున్నాయి. 2010లో ఖానాపూర్ శివారులో అటవీ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించిన కేసులో బీజేపీకి చెందిన ఓ కీలక నేతపై ఇటీవల పోలీసులు కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా 'రియల్' మోసం కేసులో ఓ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతను సైతం అరెస్ట్ చేశారు.

మున్సిపాలిటీ ల్యాండ్ ను ఫేక్ నంబర్ తో రిజిస్ట్రేషన్ చేసి అమ్మేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై సైతం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రభుత్వ స్థలాలు ఇప్పిస్తానని, ప్లాట్లు అమ్ముతానని చెబుతూ మోసం చేస్తున్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఓవ్యక్తిపై సైతం కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఓ దుకాణాన్ని అద్దెకు తీసుకొని.. మున్సిపాలిటీ నుంచి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిని సైతం జైలు ఊచలు లెక్కబెట్టేలా చేశారు. దీంతో ఇన్నాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన రియల్ ఎస్టేట్ అక్రమార్కులు ఇప్పుడు సైలెంట్ అయ్యారు.

**'ఎక్స్ టార్షన్' చేస్తే అంతే సంగతులు..** వివిధ కారణాలు చూపెట్టి, బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యక్తులపైనా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఫిర్యాదులు రాగానే.. అన్ని పరిశీలించి నిజమని తేలితే వెంటనే ఎక్స్ టార్షన్ చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ స్కూల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కొందరు యువకులపై కేసులు నమోదు చేశారు.

అంతేకాకుండా తమను డబ్బుల కోసం బెదిరిస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఇప్పటి వరకు ఏడెనిమిది మంది విలేకరులపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. పలువురిని రిమాండ్ కు తరలించారు. పశువుల వాహనాలను ఆపి చంపుతానని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. వడ్డీల పేరుతో ల నడ్డి విరుస్తున్న వారిని సైతం గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు.

**రౌడీయిజంపై ఉక్కుపాదం :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అఖిల్ మహాజన్ ప్రత్యేకదృష్టి సారించారు. ఇందుకోసం ముందుగా రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా సోషల్ మీడియాపై స్పెషల్ నజర్ పెట్టారు. కత్తులు, కటార్లు, తల్వార్లతో రీల్స్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని గుర్తించి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో రౌడీషీటర్లతో రౌడీ మేళా సమావేశం నిర్వహించి వార్నింగ్ ఇచ్చారు. జనాలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎక్స్ ట్రాలు చేస్తే ఊరుకునేది లేదని, ప్రవర్తన మార్చుకకపోతే పీడీ యాక్ట్ లు సైతం నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

**వివిధ కేసులు సైతం..:** ఎస్పీ నేతృత్వంలో జిల్లా పోలీసులు అనేక కేసులను ఛేదించారు. ఇచ్చోడ మండలంలో జరిగిన ఫేక్ సర్టిఫికెట్ స్కామ్ నుసైతం వెలుగులోకి తీసుకొచ్చారు. పదివేలకు ఓ బాలికను విక్రయించిన కేసును సైతం ఛేదించారు. రేషన్ బియ్యాన్ని 25 కిలోల బ్యాగుల్లో ప్యాక్ చేసి ప్రైవేట్ దుకాణాల్లో విక్రయిస్తుండగా, దాడి చేసి పట్టుకున్నారు. వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుష్యం చేస్తుండగా.. అలాంటి సైలెన్సర్లను తొలగించి వాటిని నాశనం చేశారు. అంతర్రాష్ట్ర ఆటోల దొంగల ముఠాను సైతం అదుపులోకి తీసుకున్నారు

**అనేక కార్యక్రమాలు :** శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ అన్ని అంశాలపైనా దృష్టి పెడుతున్నారు. సైబర్ క్రైమ్స్ ను నియంత్రించేలా అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి సోమవారం ఎస్పీ ఆఫీసులో ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించి వందలాది మంది నుంచి కంప్లయింట్స్ స్వీకరిస్తున్నారు. వాటికి పరిష్కారం చూపేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లేలా కృషి చేస్తున్నారు. మత్తు వల్ల జరిగే దుష్పరిణామాలపైఅవగాహన కలిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ సైతం నిర్వహించారు. వర్షాకాలంలో ఆదిలాబాద్ జిల్లాలో వరదలు వస్తే ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందుజాగ్రత్తగా 20 మందితో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. యువతులు, మహిళలు, చిన్నారుల భద్రత కోసం 'అభయ మై ట్యాక్సీ ఇన్ సేఫ్' అనే కార్యక్రమాన్ని చేపట్టి.. డ్రైవర్ల వివరాలు ఈజీగా తెలిసేలా మూడువేలకు పైగా ఆటోలను ఇందులో రిజిస్ట్రేషన్ చేయించారు. గిరిజన, మారుమూల గ్రామాల్లో 'పోలీసులు మీ కోసం' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

-ఫోజ్ ఖాన్ 9640466464



# రష్యా కు మద్దతుగా మరో 30 వేల మంది కిమ్ సేనలు..!

మాస్కో: ఉక్రెయిన్పై జరుగుతున్న యుద్ధంలో రష్యా కు మద్దతుగా మరో 30,000 మంది వరకు సైనికులను పంపేందుకు ఉత్తర కొరియా సిద్ధమైంది. కీవ్ ఇంటెలిజెన్స్ వర్గాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని అమెరికా ఛానెల్ సీఎన్ఎన్ వెల్లడించింది. రానున్న కొన్ని నెలల్లో ఈ సైనిక బృందాలు రష్యాలోని యుద్ధరంగానికి చేరుకోనున్నాయి. గతేడాది క్రస్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ సేనలు చొచ్చుకురావడంతో.. నవంబర్లో దాదాపు 11,000 మంది సైనికులను కిమ్ ప్రభుత్వం పంపించింది. అందులో సుమారు 4,000 మంది వరకు యుద్ధ భూమిలో చనిపోవడమో.. గాయపడటమో జరిగిందని సీఎన్ఎన్ వెల్లడించింది. ఉత్తర కొరియా నుంచి సైనికులను రవాణా చేసేందుకు ఇప్పటికే రష్యా ట్రాన్స్పోర్ట్ విమానాలు సిద్ధమవుతున్నాయని ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. వీరిని సైబీరియా మీదుగా ఉక్రెయిన్లోకి చేర్చనున్నాయి. గతేడాది సైనికులను తరలించేందుకు వాడిన నౌక ఒకటి తిరిగి రష్యా ఓడరేవులో లంగరు వేయడం, ఉత్తరకొరియా సునాన్ ఎయిర్పోర్టులో మాస్కో కార్గో విమానం కనిపించడం అనుమానాలను బలపరుస్తోంది. ఇటీవల ఉక్రెయిన్ రక్షణమంత్రి రుస్టెమ్ ఉమెరోవ్ మాట్లాడుతూ కిమ్జోంగ్ ఉన్ తన అత్యున్నత దళాలను రష్యాకు సహాయంగా పంపించి స్వదేశాన్ని సమస్యల్లో పడేస్తున్నారన్నారు. అంతేకాదు.. ప్యాంగ్యాంగ్ సేనలను చూస్తే.. రష్యా సొంత సైనిక ఉన్న విషయం తెలుస్తోందని చెప్పారు. ఉత్తరకొరియా-రష్యాల మధ్య సైనిక సహకార ఒప్పందం జరిగి ఏడాది పూర్తయింది. ఇందులో ఉత్తర కొరియా సైనికులు రష్యా సరిహద్దులో చేసిన పోరాటాలను గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉ.కొరియా నియంత కిమ్ సహా రష్యా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి 'ఘనా' అత్యున్నత పురస్కారం..

- 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డు
- మోడీకి అవార్డును అందజేసిన ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమానీ
- ప్రజాస్వామ్య ఆత్మను వెలుగించే ఘనత ఘనాదే
- 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఈ అవార్డును స్వీకరిస్తున్నా
- అవార్డు స్వీకరణ సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ



ఘనా: ప్రధాని నరేంద్ర మోడీకి మరో అరుదైన గౌరవం దక్కింది. పశ్చిమ ఆఫ్రికా దేశం ఘనామోదీ ఘనా అత్యున్నత పురస్కారం 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డు అందుకున్నారు. . రెండురోజుల పర్యటనలో భాగంగా ఘనా వెళ్లిన ప్రధాని మోదీని 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశం సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ ద్రమానీ మోదీకి ఈ అవార్డును అందజేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ.. 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు తెలిపారు. "ఈ సభను ఉద్దేశించి ప్రసంగించటం నా భాగ్యంగా భావిస్తున్నాను. ప్రజాస్వామ్య ఆత్మను వెలుగించే ఘనా నేలపై ఉండటం నాకు దక్కుతున్న గొప్ప గౌరవం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం (భారత్) తరఫున, 1.4 బిలియన్ భారతీయుల తరఫున ఘనాకు ప్రేమతో వచ్చాను" అన్నారు. "భారత్ త్వరలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. వాతావరణ మార్పులకు తగ్గట్లు స్పందించేందుకు, నిలకడైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు మిషన్ లైఫ్ ప్రారంభించాము. 'వన్ వరల్డ్, వన్ సన్, వన్ గ్రిడ్', 'వన్ వరల్డ్, వన్ హెల్త్' వంటి గ్లోబల్ కార్యక్రమాలకు ఇది బలమిస్తోంది. అంతర్జాతీయ సౌర అలయెన్స్ ద్వారా సౌర శక్తి, స్థిరత్వం కోసం పనిచేస్తున్నాము. "రోబో" మూవీలో ఒకే సమయంలో అనేక ప్రాంతాల్లో రోబో భారీ చోరీలు.. ఈ టెక్కీ ఒకే సమయంలో అనేక కంపెనీల్లో ఉద్యోగాలు..

అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయెన్స్ ద్వారా అడవి జీవాలను రక్షిస్తున్నాము. గ్లోబల్ బయోఫ్యూయెల్ అలయెన్స్ ద్వారా స్వచ్ఛమైన బయోఫ్యూయెల్స్ అభివృద్ధి చేసి కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తున్నాము" అన్నారు. "ఈ సెప్టెంబర్లో ఘనా, ఆఫ్రికా ప్రాంతీయ అంతర్జాతీయ సౌర అలయెన్స్ సమావేశానికి ఆతిథ్యం ఇస్తుండటం సంతోషంగా ఉంది. ప్రపంచం ఒక కుటుంబం అనే మన సంస్కృతిని ఇది స్పష్టంగా చూపుతోంది. గత దశాబ్దంలో భారత్లో పెద్ద మార్పు జరిగింది. భారత ప్రజలు శాంతి, భద్రత, అభివృద్ధిపై విశ్వాసం చూపించారు" అన్నారు.



"భారత ప్రజలు వరుసగా మూడు సార్లు ఒకే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. ఆరు దశాబ్దాల తర్వాత ఇది సాధ్యమైంది. ఇప్పుడు భారత్లో స్థిరమైన పాలన, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ఉంది. త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుంది. ప్రస్తుతం ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా సుమారు 16 శాతం ఉంది" అని మోదీ అన్నారు.

# 19న అఖిలపక్ష సమావేశం

- జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి



న్యూఢిల్లీ : వర్షాకాల పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో జులై 19న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా ఆగస్టు 13, 14 తేదీల్లో సమావేశాలు జరగవని కిరణ్ రిజిజు తెలిపారు.

**కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం**

వాస్తవానికి ముందుగా పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 12తో ముగియనున్నట్లు పేర్కొన్నారు. కానీ ఇప్పుడు మరో వారం రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టేందుకు భావిస్తోంది. అందులో అణుశక్తి రంగంలో ప్రైవేటు సెక్టర్ ప్రవేశాన్ని అనుమతించే చట్టాలతో పాటు అటామిక్ ఎనర్జీ చట్టం, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్టో సవరణలు చేయాలని యోచిస్తోంది. కేంద్ర బడ్జెట్లో ప్రకటించిన ప్రకటనను అమలు చేయడానికే ఈ వారం రోజుల వ్యవధిని పొడిగించినట్లు సమాచారం.


**విపక్షాలు డిమాండ్స్ ఇవే**

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు అనేక సార్లు డిమాండ్ చేస్తున్నాయి. దీంతోపాటు భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యపై స్పష్టత ఇవ్వాలని కోరాయి. డొనాల్డ్ ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణను కూడా తెలపాలని పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలోనే వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది.

అంతకుముందు 2025లో జనవరి 31వ తేదీ- ఏప్రిల్ 4వ తేదీ మధ్యలో రెండు దశల్లో బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. అప్పుడే ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమెదం తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదంతో చట్టంగా మారి ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఆ సమావేశాల్లోనే త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు 2025 కూడా ఆమోదం తెలిపింది.

# కన్నడ సీఎం వ్యాఖ్యలు బాధాకరం

- కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ
- సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఆగ్రహం
- ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో కోట్ల ప్రాణాలు కాపాడితే నిందలా? అంటూ స్పందించిన సీరమ్ ఇన్స్టిట్యూట్




బెంగళూరు: ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ఇప్పటికే ఐసీఎంఆర్, ఎయిమ్స్ లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు స్పష్టతను ఇచ్చాయి. తాజాగా దిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ సైతం స్పందించారు. కర్ణాటక సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టారు. కరోనా కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడాయని వ్యాక్సిన్లను ప్రశంసించారు.

"కొవిడ్ టీకాలు చాలా ప్రభావవంతంగా పనిచేశాయి. అనేకమంది ప్రాణాలను కాపాడడంలో కీలకపాత్ర పోషించాయి. కరోనా కాలంలో ప్రాణాలను కాపాడుకునేందుకు వ్యాక్సిన్లతో మాత్రమే సాధ్యం. అందుకే భారీ స్థాయిలో ప్రజలు వ్యాక్సిన్లు వేసుకున్నారు. ఫలితంగా అనేక మంది మరణం నుంచి తప్పించుకున్నారు. ఇటీవలె ఆకస్మిక గుండెపోటు మరణాలకు వ్యాక్సిన్ ప్రభావం ఉందా? అనే కోణంలో అధ్యయనం చేయగా ఎలాంటి సంబంధం లేదని తేలింది." అని ఎయిమ్స్ వైద్యులు కరణ్ మదన్ చెప్పారు.

**స్పందించిన సీరమ్ ఇన్స్టిట్యూట్**

కొవిషీల్డ్ వ్యాక్సిన్ను ఉత్పత్తి చేసిన సీరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంస్థ సైతం ఈ అంశంపై స్పందించింది. భారత ప్రభుత్వానికి చెందిన %×జవీ=%, ఎయిమ్స్ లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు ఈ మరణాలకు సంబంధం లేదని చెప్పినట్లు పేర్కొంది. కేంద్ర ఆరోగ్య శాఖ సహకారంతో సురక్షితంగా, శాస్త్రీయంగా రూపొందించినట్లు తెలిపింది.

**సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఫైర్**

మరోవైపు సిద్ధరామయ్య వ్యాఖ్యలపై బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె, సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు. 'భారత్లో అభివృద్ధి చేసిన కొవిడ్-19 వ్యాక్సిన్లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించారు. ఇది ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే తయారైంది. ఈ వ్యాక్సిన్లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దు. ఇవి లక్షల మంది ప్రాణాలను రక్షించాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా జరిగాయి. ఈ టీకాలపై నిందలు మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్సు గుర్తించడం చాలా ముఖ్యం' అని ఆమె రాసుకొచ్చారు.

**కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టత**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యల నేపథ్యంలో బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టతను ఇచ్చింది. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని క్లారిటీ ఇచ్చింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని వెల్లడించింది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్సీడీసీ) అధ్యయనాలు తేలినట్లు వెల్లడించింది.

**అసలు సిద్ధరామయ్య ఏం అన్నారు?**

గత నెలలోనే కర్ణాటకలోని హసన్ జిల్లాలో గుండెపోటుతో దాదాపు 20 మందికి పైగా మరణించడంపై సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. డాక్టర్ రవీంద్ర నాథ్ నేతృత్వంలోని కమిటీని పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానాన్ని వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణం అవుతాయని వెల్లడించాయని గుర్తు చేశారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు చెప్పారు.

# భారత్-యూఎస్ మధ్య కీలక డీల్ జరిగే ఛాన్స్!

## ఒప్పందం కుదరకపోతే టారిఫ్ భారీగా పెరిగే అవకాశం



న్యూఢిల్లీ: భారత్-అమెరికా మధ్య భారీ వాణిజ్య ఒప్పందం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 48 గంటల్లో కీలక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నట్లు నివేదికలు అందుతున్నాయి. ఇప్పటికే ఇరు దేశాల మధ్య రహస్య చర్చలు జరిగాయి. అంతేకాకుండా భారత్తో భారీ ఒప్పందం జరగబోతుందని ఇప్పటికే ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. ఇక సుంకాలపై ట్రంప్ విధించిన తాత్కాలిక వాయిదా గడువు జూలై 9తో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో మరకొన్ని గంటల్లో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పంద ప్రకటన రావొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి.

ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరగొచ్చని అంతా భావిస్తున్నారు. ఒకవేళ కుదరకపోతే మాత్రం పరస్పర సుంకాల రేటు 10 శాతం నుంచి 27 శాతానికి పెరిగే అవకాశాలున్నాయి. అమెరికా ప్రతిపాదనలు.. భారతీయ రైతులకు నష్టం కలిగించే విధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అందుకు భారత్ అంగీకరించడం లేదని సమాచారం. వ్యవసాయం, పాడి రంగాలకు ఎక్కువ మార్కెట్ యాక్సెస్ కోసం అమెరికా ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అదే జరిగితే గ్రామీణ జీవనోపాధి, ఆహార భద్రతపై భయాందోళనలు తలెత్తే అవకాశం ఉంది. భారత్ అందుకు అంగీకరిచడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు విజయవంతంగా ముగుస్తాయని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏమవుతుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక.. ఆయా దేశాలపై భారీగా సుంకాలు విధించారు. దీంతో ఆయా దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. చివరికి వెనక్కి తగ్గిన ట్రంప్.. 90 రోజుల పాటు విరామం ప్రకటించారు. ఈ గడువు జూలై 9తో ముగుస్తోంది. ఒకవేళ ఒప్పందం జరగకపోతే మాత్రం సుంకాలు 27 శాతానికి పెరిగే అవకాశం ఉంది.

# మన 'ఆకాష్' వైపు బ్రెజిల్ చూపు..!

- ఆపరేషన్ సిందూర్ విజయవంతంలో ఆకాష్ ప్రధాన ఆకర్షణ
- భారతీయ రక్షణ సాంకేతికతలపై బ్రెజిల్ఆసక్తి

న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను హతం చేసింది. ఉగ్రవాదలపై దాడికి ప్రతిదాడిగా భారత్పై పాకిస్థాన్ దాడులకు ప్రయత్నించింది. కానీ, పాక్ దాడులను తిప్పి కొడుతూ తమ ఆర్మీ పవరేంటో ప్రపంచానికి తెలిసేలా చేసింది భారత్. దీంతో ఒక్కసారిగా యావత్ ప్రపంచం చూపు ఇండియాపై పడింది. దీంతో ఇండియా వద్ద ఉన్న ఆయుధాలు తమకు కూడా కావాలంటూ చాలా దేశాలు ఆసక్తి చూపించాయి. ఆ వరుసలో ఇప్పుడు బ్రెజిల్ కూడా చేరింది.

భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఆకాశ్ను కొనుగోలు చేయడానికి బ్రెజిల్ ఆసక్తిని వ్యక్తం చేసింది. ఇది భారతదేశ రక్షణ ఎగుమతికి పెద్ద ప్రోత్సాహకంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ దళాలు సైనిక, పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని భారతదేశంలోకి సాయుధ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించినప్పుడు.. వాటిని ఎస్ 400తో పాటు ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అద్భుతంగా అడ్డుకున్నాయి. ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, స్కార్పిన్-క్లాస్ జలాంతర్గాములు వంటి భారతదేశంలో తయారు చేసిన సైనిక హార్డ్వేర్పై బ్రెజిల్ ఆసక్తిని అధికారికంగా ధృవీకరించింది. ఈ వారం చివర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లాటిన్ అమెరికన్ దేశాన్ని సందర్శించినప్పుడు ఇది జరిగింది.

జూలై 5 నుండి 8 వరకు రియో డి జనీరోలో జరిగే 17వ బ్రిక్స్ సమ్మిట్ కోసం బ్రెజిల్ సహా ఐదు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ వెళ్లారు. అర్జెంటీనాతో సహా మరికొన్ని లాటిన్ అమెరికన్ దేశాలను సందర్శించారు. బ్రెజిల్ నాయకత్వంతో మోదీ చర్చల సందర్భంగా రక్షణ సహకారం కీలకమైన ఎజెండాగా ఉంటుందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (తూర్పు) పీ.కుమరన్ వెల్లడించారు. "రక్షణ సహకారం, ఉమ్మడి పరిశోధన, శిక్షణకు మార్గాలు గురించి చర్చ జరగబోతోంది" అని కుమరన్ జూలై 2న తెలిపారు. బ్రెజిల్ ప్రభుత్వం యుద్ధభూమిలో సురక్షితమైన కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఆఫ్షోర్ పెట్రోల్ నౌకలు, వారి స్కార్పీన్-క్లాస్ జలాంతర్గాములను నిర్వహించడానికి భాగస్వామ్యం, ఆకాశ్ వైమానిక రక్షణ వ్యవస్థ, తీర నిఘా వ్యవస్థ, గరుడ ఫిరంగి తుపాకులపై ఆసక్తి కలిగి ఉందని కుమరన్ పేర్కొన్నారు.

**పాక్కు వ్యతిరేకంగా సూపర్ సక్సెస్..**

భారతదేశ రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, మే నెలలో ఆపరేషన్ సిందూర్ సమయంలో తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది. జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ సైనిక దాడి జరిపింది. ఆ తర్వాత పాక్.. భారత్ లోని శ్రీనగర్ నుండి గుజరాత్లోని భుజ్ వరకు డజన్ల కొద్దీ భారతీయ నగరాలను లక్ష్యంగా చేసుకుని చైనా, టర్కీ నిర్మిత డ్రోన్లు, క్షిపణులను ఉపయోగించి చేసిన ప్రతిదాడులను భాతర బహుళ-అంచెల వైమానిక రక్షణ నెట్వర్క్ విజయవంతంగా అడ్డుకుంది. భారతదేశపు %ూ×%-ఆధారిత ఆకాష్టీర్ వ్యవస్థలో అంతర్భాగమైన ఆకాష్ వ్యవస్థ, భారతదేశపు అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ కౌంటర్- యుఏఎస్ గ్రిడ్ వైమానిక రక్షణ వ్యవస్థలు ప్రతి ముప్పును 100 శాతం కచ్చితత్వంతో అడ్డుకున్నాయి.




# వారసుడి ఎంపిక నిర్ణయం దలైలామాదే

## చైనా వైఖరిపై స్పందించిన భారత్



న్యూఢిల్లీ : బౌద్ధుల మత గురువు దలైలామా వారసుడిని ఎంపిక చేయాలని భావిస్తున్న చైనా వైఖరి పట్ల భారత్ స్పందించింది. కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ డ్రాగన్ చేస్తున్న డిమాండ్ను తోసిపుచ్చింది. ఈ మేరకు 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు స్పష్టం చేశారు. ఆ అధికారం ఇంకెవరికీ లేదని తెలిపారు. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదని చెప్పారు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు సంస్థ మాత్రమే చేస్తుందని పేర్కొన్నారు. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ ఎంతో ముఖ్యమైనదని రిజిజు పేర్కొన్నారు. అయితే దలైలామా తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని బుధవారం సోషల్ మీడియాలో వెల్లడించారు. భవిష్యత్తు గురువును గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని పేర్కొన్నారు. మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని తేల్చి చెప్పారు. పరోక్షంగా చైనాకు స్పష్టం చేశారు. ఆ తర్వాత దలైలామా ఎంపికకు తమ ఆమోదముద్ర ఉండాల్సిందేనని డిమాండ్ చేసింది. వారసుడి గుర్తింపు కార్యక్రమాన్ని చైనా విధానాలను అనుసరించి నిర్వహించాలని వ్యాఖ్యానించింది.


కాగా, 1950లో టిబెట్ను చైనా ఆక్రమించింది. అప్పటి నుంచి భారత్లోని ధర్మశాలలో దలైలామా ఆశ్రయం పొందుతున్నారు. దీంతో టిబెట్ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే దలైలామాను వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ప్రయత్నిస్తూనే ఉంది. మరోవైపు, దలైలామా 90వ పుట్టిన రోజు కార్యక్రమాలు బుధవారం హిమాచల్ప్రదేశ్లోని ధర్మశాల సుగ్లాగా?ంగ్ ఆలయంలో మొదలయ్యారు. ఆ వేడుకలకు భారత్ తరపున రిజిజు, జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు లల్లన్ సింగ్లు హాజరుకానున్నారు.

**'దలైలామా' అంటే ఏమిటి?**

ప్రాచీన కాలం నుంచి టిబెట్పై చైనా, మంగోలియా దేశాల ప్రభావం ఎక్కువగా ఉంది. దలైలామా అనే పదాన్నే పరిశీలిస్తే, ఇందులోని 'దలై' అనేది మంగోలియా భాష పదం. దీని అర్థం మహా సముద్రం. 'లామా' అనేది టిబెటన్ భాషా పదం. దీనర్థం గురువు. 'దలైలామా' అంటే 'మహా జ్ఞాన సముద్రం' అనే అర్థం వస్తుంది.

# రెండు వారాల్లో 900సార్లు భూప్రకంపనలు..!

## భయపడిపోతున్న జపాన్ ప్రజలు



టోక్యో: రెండు వారాల వ్యవధిలో గంటకు సగటున మూడు కంటే ఎక్కువసార్లు భూమి కంపిస్తుంటే ఎలా ఉంటుంది..? ఏ క్షణాన ఏం జరుగుతుందో అని ఆందోళనతో క్షణక్షణం గడపాల్సి వస్తుంది. ఇదే పరిస్థితి జపాన్ లో నెలకొంది. అక్కడ టొకార దీవుల్లో జూన్ 21 నుంచి భూఫలకాల కదలికలు చురుగ్గా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. బుధవారం కూడా ఇక్కడ 5.5 తీవ్రతతో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేసినా.. తర్వాత ఆపేశారు. అత్యవసరమైతే ప్రజలను అక్కడినుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయానికి గత రెండు వారాలుగా నమోదైన భూ ప్రకంపనల సంఖ్య 900 అని జపాన్ వాతావరణశాఖ ఏజెన్సీ అధికారి అయాటకా ఎబిటా పేర్కొన్నారు.

మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే టొకార దీవుల్లో జనావాసాలు తక్కువగా ఉండటం ఒక్కటే కొంచెం ఊరటనిచ్చే అంశం. ఇక్కడివారిని ఏ క్షణమైనా తరలించేందుకు వీలుగా అధికారులు సిద్ధం చేశారు. ప్రజలు తరచూ వస్తున్న ఈ ప్రకంపనలతో విసిగిపోయారని ఆ గ్రామాధికారి వెల్లడించారు. జూన్ 23న అత్యధికంగా ఒక్క రోజులో 183 సార్లు భూమి కంపించింది. తమకు ఎప్పుడూ భూమి కదిలిస్తున్నట్లే అనిపిస్తోందని ఓ బాధితుడు స్థానిక మీడియాకు వెల్లడించాడు. గతేడాది ఇదే దీవుల్లో 346 సార్లు భూమి కంపించింది. మొత్తం 12 దీవులు ఇక్కడ ఉన్నాయి. వీటిల్లో ఏడుచోట్లే ప్రజలు నివశిస్తున్నారు. వీరి సంఖ్య సుమారు 700 మంది.

ప్రపంచంలోనే అత్యధిక భూకంపాలు నమోదయ్యే ప్రదేశాల్లో జపాన్ కూడా ఒకటి. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ అనే ప్రదేశంలోని ప్రధాన భూ ఫలకాలపై ఈ దేశం ఉంది. ఇక్కడ ఏడాదికి 1500 వరకు ప్రకంపనలు నమోదు అవుతుంటాయి. ఈ వారం అక్కడి ప్రభుత్వం ఓ భారీ భూకంపాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధపడాల్సిన అవసరం ఉందని వెల్లడించింది.

# ఉత్తర భారతంలో భారీ వర్షాలు



ఉత్తర భారతాన్ని భారీ వర్షాలు భయపెడుతున్నాయి. పర్వత ప్రాంత రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, హిమాచర్ ప్రదేశ్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడి అనేక రహదారులు మూతపడ్డాయి. ఇళ్లు కూడా కూలిపోయాయి. రుతుపవనాల కారణంగా కురుస్తున్న వర్షాలు హిమాచల్ ప్రదేశ్ను వణికిస్తున్నాయి. మరోవైపు నదులన్నీ ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు ఇప్పటి వరకూ 51 మంది మృతి చెందగా.. 20కి పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. అలాగే 15 మంది గల్లంతయ్యారు.

# బీజేపీ, కాంగ్రెస్ లవర్స్

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు



న్యూఢిల్లీ : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేశారు. రెండు పార్టీల మధ్య ప్రేమికుల సంబంధం ఉందని విమర్శించారు. గుజరాత్ అహ్మదాబాద్లో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రెండు జాతీయ పార్టీలు రహస్యంగా కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు.

"కాంగ్రెస్, బీజేపీ మధ్య ఎలాంటి సంబంధం ఉంది? సోదరి- సోదరుల సంబంధమా? లేక భార్యభర్తల సంబంధమా? ఇది లవర్స్ రిలేషన్షిప్ అయి ఉంటుంది. అందుకే వారిద్దరూ సమాజానికి భయపడి రహస్యంగా కలుసుకుంటారు. ఎందుకంటే వారిద్దరి మధ్య సంందాన్ని సమాజం అంగీకరించదు కదా! ఆ రెండు జాతీయ పార్టీలు చాలా ప్రమాదకరమైనవి. వాటికి వీలైనంత దూరంగా ఉండాలి. గత 30ఏళ్లుగా రాష్ట్రాన్ని బీజేపీ ముఖ్యమంత్రులే పాలిస్తున్నారు. ఎందుకంటే ప్రతిపక్ష కాంగ్రెస్ వారి జేబులోనే ఉంటుంది. అందుకే 70శాతం కాంట్రాక్టులు ఒక పార్టీకి, మరో 20శాతం కాంట్రాక్టులు పంచుకుంటాయి. రెండు పార్టీలు వారి స్వంత కంపెనీలను ప్రారంభించాయి. వీరు జైళ్లకు కూడా వెళ్లరు. బీజేపీ కోసమే కాంగ్రెస్ పనిచేస్తుంది. కేవలం ఆప్ మాత్రమే దేశానికి సేవ చేస్తుంది."అని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు

**బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఆప్**

అంతకుముందు మంగళవారం మీడియాతో మాట్లాడిన కేజ్రీవాల్, గుజరాత్ విశ్వదర్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ గెలుపుపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం గుజరాత్ ప్రజల మార్పునకు నిదర్శనమని చెప్పారు. 30ఏళ్లుగా పాలిస్తున్న బీజేపీకి ఆప్ ప్రత్యామ్నాయంగా అవతరిస్తుందని తెలిపారు. ఇన్నేళ్లు బీజేపీ ఒడిలోనే కాంగ్రెస్ ఉందని, ప్రస్తుతం ప్రజలు నిజాయితీ, మంచి, దేశానికి సేవ చేసే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఇటీవలె జరిగిన విశ్వధర్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియా విజయం సాధించారు. అధికార బీజేపీ అభ్యర్థి కిరిటీ పటేల్పై 17,554 ఓట్ల తేడాతో గెలుపొందారు.



# మారుతున్న కాలాన్ని కనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకోవాలి

### కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని నాన్-ఫెర్రస్ మెటీరియల్ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ను సందర్శించి, సంస్థ పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రయోగాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, అధికారులతో జరిగిన సమీక్షలో పాల్గొన్నారు. ఈ సంస్థకు మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ప్రఖ్యాత శాస్త్రవేత్తలు బీకే రావ, డాక్టర్ పి.రామారావు, డాక్టర్ వి. అరుణాచలం వంటి మహనీయుల మార్గదర్శనం దొరికిందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు టెక్నాలజీని మెరుగుపరుచుకుంటూ.. దేశ రక్షణ, ఎలక్ట్రానిక్స్, ఈవీ,వైద్య, అంతరిక్ష తదితర రంగాల్లో ఈ సంస్థ కీలకమైన పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ, ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతున్న చంద్రయాన్, మంగళ్యాన్, గగన్యాన్ వంటి ప్రయోగాల్లో అవసరమైన సూపర్ స్పెషాలిటీ మెటీరియల్ ఈ కేంద్రం ద్వారా అందాయని కేంద్రమంత్రి గుర్తుచేశారు.నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిన సందర్భంలో.. మినరల్స్ రీసైక్లింగ్, ప్రాసెసింగ్ ప్రక్రియకు ఈ కేంద్రం ఎంతో కీలకంగా మారుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.క్రిటికల్ మినరల్ రంగంలో గ్లోబల్ సప్లయ్ చైన్స్ విషయంలో అనిశ్చితి నెలకొన్న సమయంలో.. ద్వారా జరుగుతున్న ప్రయత్నం భారతదేశాన్ని క్రిటికల్ మినరల్స్ రంగంలో ఆత్మనిర్భరత దిశగా నడిపిస్తోందన్నారు. అడ్వాన్స్డ్ మ్యాగ్నెట్స్, స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీస్ విషయంలో అంతర్జాతీయ కేంద్రంగా ఈ సంస్థ ఖ్యాతి గడించాలని కేంద్రమంత్రి ఆకాంక్షించారు.

# భూములు ఇచ్చిన వారికి బొగ్గు గనులలో ఉద్యోగాలు ఇస్తాం

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూములు ఇచ్చి ప్రభుత్వానికి సహకరించిన వారికి బొగ్గు గనుల శాఖలో ఉద్యోగాలు కల్పిస్తామని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ హైదరాబాద్ శివార్లలోని కాన్హా శాంతివనంలో బొగ్గు, గనుల శాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమంలో మైన్ క్లోజర్, మినరల్ ఎక్స్ప్లోరేషన్ కు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ దిశగా జరిగిన ప్రయత్నాలను అధికారులు వెల్లడించగా.. ఇకపై చేపట్టాల్సిన అంశాలపై కమిటీ సభ్యులు పలు సూచనలు చేశారు. మైనింగ్ కు సంబంధించిన పలు అంశాలను కూడా లేవనెత్తారు. వీటికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, అధికారులు సమాధానం ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి చొరవతీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మైన్ క్లోజర్ అంశంపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను సభ్యులందరూ ప్రశంసించారు. మైన్ క్లోజర్ సందర్భంగా.. మైనింగ్ కోసం భూములిచ్చి ఉద్యోగాలు పొందిన వారికి మళ్లీ ఉపాధి కల్పించడం, తదితర అంశాలను సభ్యులు లేవనెత్తారు. దీనిపై దృష్టిసారిస్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం ఉత్పత్తిని పెంచడంతోపాటుగా, కార్మికుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఉద్యోగుల ఇన్సూరెన్స్ విషయంలో తమ ప్రభుత్వం చొరవతీసుకుని.. ప్రస్తుతం ఉన్న ఇన్సూరెన్స్ మొత్తానికి అదనంగా ప్రతి ఒక్కరికీ అదనంగా కోటిరూపాయల ఇన్సూరెన్స్ ఇస్తున్నమని వెల్లడించారు. ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల చర్యలను పకడ్బందీగా తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు ఘనుల సహాయమంత్రి సతీష్ చంద్రదూబే తో పాటు కమిటీ సభ్యులైన ఎంపీలు, గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావ్, బొగ్గు, గనుల శాఖ ఉన్నతాధికారులు, కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ సహా వివిధ పిఎస్ యు ల సీఎండీ లు ఈ రెండు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనంతరం .. హార్ట్ ఫుల్ నెస్ సెంటర్, కన్హా శాంతి వనంతో కోలిండియా, సింగరేణి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.సింగరేణి, కాన్హా మధ్య .. రామగుండం లో గ్రీన్ వాల్ నిర్మాణానికి సింగరేణి ఒప్పందం కుదిరింది. కొలిందియా కూడా దేశంలోని వివిధ బొగ్గు గని ప్రభావిత ప్రాంతాల్లో అటవీ సంపద ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. అనంతరం మీడియాతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక ప్రాంతాల్లో కోల్ మైనింగ్ చేసి కోల్ తీసుకోవడం జరిగింది. కోల్ తీసుకున్న తర్వాత కోల్ బ్లాక్స్ అలాగే వదిలేశారు. సైంటిఫిక్ సిస్టమ్ లో ఆ బ్లాక్ లను క్లోజ్ చేసి ఆ ల్యాండ్ మళ్లీ ఉపయోగపడేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇటీవల ప్రధానమంత్రి ఈ విషయంపై ఒక ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి.. దేశంలో ఉన్న సుమారు 143 కోల్ మైన్స్ (బొగ్గు వెలికితీత పూర్తయిన) గనులను సైంటిఫిక్ పద్ధతిలో,




పర్యావరణ పరిరక్షణను దృష్టిలో క్లోజ్ చేయాలని ఆదేశించారు. ఇందుకోసం.. అక్కడున్న ప్రజలకు ఉపయోగపడేలా, రైతులకు ఉపయోగపడేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ముందుకెళ్తున్నాం. ఈ సంవత్సరమే సుమారు 10 గనుల్లో పని మొదలు పెట్టి దాదాపు ఏడెనిమిది గనులను మూసివేశాం. రానున్న రోజుల్లో మిగతా 130 మైన్స్ అన్నిటినీ కూడా క్లోజ్ చేసి, అటవీ, పర్యావరణ పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటాం. సమాజానికి ఉపయోగపడేలా వాటిని మార్చుతాం. షాద్ నగర్ లో ఉన్న హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వృక్షసంపదను పెంచేదిశగా చేపడుతున్న చర్యల స్ఫూర్తితో మైన్స్ క్లోజ్ చేసిన తర్వాత సమాజానికి ఉపయోగపడేలా వృక్ష సంపద పెంచుతాం. ఇందుకోసం హార్ట్ ఫుల్ నెస్ సంస్థతో ఎంఓయూ కూడా కుదుర్చుకున్నాం అని అన్నారు.

# హరిహర వీరమల్లు వద్ద జనసేన నేతల హల్ చల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు ట్రైలర్ విడుదల సందర్భంగా జనసేన నాయకులు హల్ చల్ చేశారు. గురువారం ఉదయం 11.10 గంటలకు బాలానగర్ విమల్ థియేటర్ లో ప్రదర్శించిన హరిహర వీరమల్లు ట్రైలర్ సినిమాకు జనసేన రాష్ట్ర నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. జన జనసేన నాయకులు కొల్లా శంకర్, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఏ నూతన అధ్యక్షుడిగా అల్వాల దేవేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) నూతన అధ్యక్షుడిగా అల్వాల దేవేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. 2025-26 సంవత్సరానికి హెచ్ఎంఏ తన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. కార్యవర్గ సమావేశంలో అల్వాల దేవేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా తన కొత్త అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఆయన ఒక ఆంత్రప్రెన్యూర్, ఈరైడ్ విద్యుత్ వాహనాల సంస్థ వ్యవస్థాపకుడు. శరత్ చంద్ర మారోజును ఉపాధ్యక్షుడిగా, వాసుదేవన్ను కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నుకుంది. కొత్త మేనేజ్మెంట్ కమిటీలో శరత్ చంద్ర మారోజు – సిండిక్ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ వాసుదేవన్ – ఈక్విటాస్ బ్యాంక్ జాతీయ అధిపతి చేతనా జైన్ – ధ్రుమతారు కన్సల్టెంట్స్ వ్యవస్థపకులు, సీఈఓ వి.శ్రీనివాసరావు – స్టెల్త్ స్టార్టప్ వ్యవస్థాపకులు అంకర వెంకట కృష్ణ ప్రసాద్ – సిటో హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ ఈ సందర్భంగా హెచ్ఎంఏ నూతనాధ్యక్షుడు అల్వాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ పరిశ్రమల్లో యాజమాన్య విధానాలను మరింత బలోపేతం చేయడంపై మేం ప్రధానంగా దృష్టిపెడతాం. అదే సమయంలో విద్యార్థుల సామర్థ్యాలను కూడా పెంపొందిస్తాం. వాళ్లను ఆంత్రప్రెన్యూర్లుగా లేదా కార్పొరేట్ ఉద్యోగాలకు సరిపోయేలా తీర్చిదిద్దుతాం” అని తెలిపారు. కొత్త నాయకత్వం రాబోయే నెలల్లో పలు రకాల కార్యక్రమాలు చేపట్టనుంది. వాటివల్ల నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, వ్యూహాత్మక నెట్వర్కింగ్ అభివృద్ధి చెంది.. తద్వారా భావి నాయకులు, కొత్తగా వస్తున్న వృత్తి నిపుణులకు సాధికారత లభిస్తుంది.

హెచ్ఎంఏ గురించి: హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) 1964 నుంచి నడుస్తున్న స్వచ్ఛంద సంస్థ. సరికొత్త యాజమాన్య విధానాలపై యువ మేనేజర్లు, వృత్తినిపుణులు, విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచుతుంది.

# 14 ఏళ్ల వయసులో బడికి 35 ఏళ్లకే పీహెచ్డీ పూర్తి

### ఓ ప్రైవేటు సంస్థలో జియాలజిస్టుగా ఉద్యోగం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆ యువకుడిది నిరుపేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. తండ్రి జీతం ఉంటూ, తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. ఈ సమయంలో ఆ యువకుడు తన తమ్ముళ్లని చెల్లిని ఆడించేవాడు. తొమ్మిదేళ్ల వయసులో తండ్రి జీతం ఉన్న ఇంట్లోనే పశువుల కాపరిగా చేరి నాలుగేళ్లు పనిచేసి కుటుంబానికి అండగా నిలిచాడు. అప్పటికి యువకుడి వయసు 13 ఏళ్లు. బడి అంటే ఏంటో తెలియదు. ఆ సమయంలో ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అతడిని గుర్తించారు. చదువంటే ఇష్టమని చెప్పగా ఏడాదిపాటు బ్రిడ్జి కోర్సు గురించి ఆయన వివరించి అతడిని చదువు బాట పట్టించారు. అలా 14 ఏళ్ల వయసులో బడిబాట పట్టి 35 ఏళ్ల వయసులో పీహెచ్డీ పూర్తి చేసి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. శ్రమ నీ ఆయుధం అయితే.. విజయం నీ బానిస అవుతుందని నిరూపించాడు. ఇంతకీ ఆ యువకుడు ఎవరా అని ఆలోచిస్తున్నారా? అతడు మరెవరో కాదు.. నాగర్కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనగుల గ్రామానికి చెందిన చింతా పరమేశ్. ఆనాడు పశువుల కాపరిగా పనిచేసిన చింతా పరమేశ్ తాజాగా ఓయూ జియాలజీ విభాగం నుంచి పీహెచ్డీ పట్టా అందుకున్నారు. కాగా పాఠశాలకు పోకపోయినప్పటికీ దసరా పండుగకు కొత్త దుస్తులుగా స్కూల్ యూనిఫామ్ కుట్టించుకోవడం చింతా పరమేశ్ లైఫ్ కి టర్నింగ్ పాయింట్ అయ్యింది. యూనిఫామ్ ధరించి ఊళ్లో గుడి వద్ద జరుగుతున్న జాతరకు వెళుతుంటే ఎంవీ ఫౌండేషన్ కార్యకర్త మౌలాలీ గమనించి వివరాలు సేకరించారు. రాంపూర్లో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రిడ్జ్ క్యాంపు ఉందని.. అందులో చదువుకోవచ్చని చెప్పాడు. తల్లి దండ్రులను ఒప్పించిన పరమేశ్ అందులో చేరాడు. 14 ఏళ్ల వయసులో అక్కడి నుంచే ఏడో తరగతి బోర్డు పరీక్షలు రాసి పాసయ్యాడు. ఆ తర్వాత ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ టెన్త్ లో ఫస్ట్ క్లాస్ లో పాసయ్యాడు. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూడలేదు. కల్వకుర్తిలోని గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్, హైదరాబాద్ సైఫాబాద్లోని సైన్స్ కళాశాలలో బీఎస్సీ, ఓయూ ప్రాంగణంలో ఎంఎస్సీ జియాలజీ పూర్తి చేశాడు. పీజీలో 85 శాతం మార్కులతో డిస్టింక్షన్లో ఉత్తీర్ణుడయ్యాడు. పీజీలో ఉత్తమ మార్కులు సాధించడంతో పరమేశ్ ఓయూలో పీహెచ్డీ సీటు సంపాదించాడు. రాజీవ్గాంధీ నేషనల్ ఫెలోషిప్నకు ఎంపిక కావడంతో పీహెచ్డీ పూర్తి చేయడం సులభమైంది. ఆచార్య మురళీధర్ పర్యవేక్షణలో అమ్రాబాద్, పదర మండలాల్లో భూగర్భ జల పరిస్థితులపై అధ్యయనం చేసి పరిశోధనా పత్రం సమర్పించారు. 35 ఏళ్ల వయసులో ఇటీవల పీహెచ్డీ పట్టా అందుకున్నారు. ప్రస్తుతం ఓ ప్రైవేటు సంస్థలో జియాలజిస్టుగా పనిచేస్తున్నారు. చింతా పరమేశ్ నేటి తరానికి రోల్ మోడల్ గా నిలుస్తున్నారు. నేటి రోజుల్లో ప్రభుత్వాలు, తల్లిదండ్రులు పిల్లలకు చదువుకోవడానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ చదువును నిర్లక్ష్యం చేస్తూ చెడు అలవాట్ల బారిన పడుతున్న యువత చింతా పరమేశ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. చింతా పరమేశ్ సాధించిన సక్సెస్ పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# రేపటి సామాజిక న్యాయ సభలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత నివ్వాలి

- బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై జాతీయస్థాయిలో ఒత్తిడి తీసుకురావాడానికి కార్యాచరణ ప్రకటించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాలుగో తేదీన హైదరాబాదులోని ఎల్ బి స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ బేరి సభలో బీసీ రిజర్వేషన్ల పెంపు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే స్పష్టమైన ప్రకటన చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కులగన జరిగిన తర్వాత అసెంబ్లీలో చేసిన రిజర్వేషన్ల బిల్లు, ఢిల్లీకి వెళ్లి మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపడం లేదని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురావడం, ఇదే సమయంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచలని, ఇందులో బాగాంగ జులై 21 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఎజెండగా ఉద్యమించడానికి మల్లికార్జున ఖర్గే రేపటి సభలో స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన దరిమిలా ఆ హామీని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైనే ఉందని,ఈ బాధ్యతను జాతీయ అధ్యక్షులుగా మల్లికార్జున ఖర్గే తీసుకోవాలని కాంగ్రెస్ తో పాటు యూపీఏ పక్షాలన్నీ కలుపుకొని బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందే వరకు కేంద్రంపై పోరాడాలని అప్పుడే కాంగ్రెస్ ను బీసీలు వమ్ముతారని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కోర్టు తీర్పులు సాకుగా చూపి బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళితే బీసీలు సహించరని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీ తక్షణమే రేపు జరిగే బహిరంగ సభలో స్పష్టతను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే రేపు బీసీ ప్రతినిధుల బృందంతో మల్లికార్జున కరిగే గారిని స్వయంగా కలిసి విన్నవిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# చంద్రబాబు తో చెట్టాపట్టాల్ వేసుకుందెవరు?

- బనకచర్లకు ఒప్పుకుంది ఎవరు?
- బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల్లో ఎందుకు గెలుస్తుంది?..
- బీఆర్ఎస్ స్కామ్స్ లో టాప్, కాంగ్రెస్ బీసీల ఛాంపియన్
- కవితకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కౌంటర్..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సుదీర్ఘ కాలం పాటు రాజకీయ చరిత్ర కలిగిన ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గే సాయంత్రం హైదరాబాద్ వస్తున్నారు అని టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. నేరుగా గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల, జిల్లా అధ్యక్షులతో సమావేశమవుతారు.. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ అందరికి సమన్యాయం చేస్తారు.. రేపటి ఖర్గే సభకి సామాజిక న్యాయ సమరా భేరి సమావేశంగా పేరు పెట్టామని చెప్పుకొచ్చారు. జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ఆరు నెలలుగా విజయవంతంగా కొనసాగుతోంది అన్నారు. రేపు ఉదయం గాంధీ భవన్ లో జరిగే పీఏసీ సమావేశంలో ఖర్గే పాల్గొంటారు.. సాయంత్రం 3 గంటల ప్రాంతంలో ఎల్బీ స్టేడియంలో కార్యకర్తలతో భేటీ అవుతారని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు పీసీసి చీప్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. కవిత బీఆర్ఎస్ నాయకురాలుగా లెటర్ రాసిందా, జాగృతి నాయకురాలుగా రాసిందా అని ప్రశ్నించారు. మేము బీసీల కోసం వాగ్దానం చేసిన రోజు కవిత తీహార్ జైల్లో ఊసలు లెక్కపెడుతుంది అని ఎద్దేవా చేశారు. కవిత జైల్లో ఉండి ఊసలు లెక్కపెడుతూ బీసీల కోసం ఉద్యమం చేసిందా.. గొర్లు, బర్ల పేరుతో స్కామ్స్ చేసి దండుకుంది మీ ఫ్యామిలీ కాదా? అని ఆరోపించారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత మనుగడకోసం మాట్లాడుతుంది.. ఏమి చేశారని లోకల్ బాడీలో బీఆర్ఎస్ 80 శాతం గెలుస్తుంది.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు ఎందుకు ఓట్లు వేస్తారు అని అడిగారు. రాష్ట్ర సంపద దోచుకున్నారని మీకు ఓట్లు వేస్తారా?.. బీసీల విషయంలో కాంగ్రెస్ ఛాంపియన్ అని మహేష్ గౌడ్ చెప్పుకొచ్చారు. ఇక, బీజేపీలో సమర్థవంతమైన బీసీ నాయకుడు లేడా? అని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ప్రశ్నించాడు. రామచందర్ రావుని అధ్యక్షుడిని చేశారు.. బీసీల విషయంలో చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్.. హరీష్ రావు అన్నట్లు అసెంబ్లీలో చర్చకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు.. హరీష్ రావుకు దమ్ముందా? అని అడిగారు. అలాగే, చంద్రబాబుతో చెట్టాపట్టాలు వేసుకుని బనకచర్ల ప్రాజెక్టుపై ఒప్పుకుంది మీరు కాదా? అని అడిగారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్టేట్మెంట్ పై తీవ్రంగా పరిగణిస్తున్నాం.. పార్టీలో అందరూ క్రమ శిక్షణతో ఉండాలి.. లేకపోతే, తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో అవార్డుల ప్రకటన ఉత్సాహనిస్తుంది

### సారధి పరిశ్రమలకు ప్రోత్సాహకాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రకటన ఉత్సాహినిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీ ఛాంబర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 పరిచయ కార్యక్రమంను విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే ఇండస్ట్రీస్ కి ప్రోత్సాహకాలు పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రాష్ట్రం లో రిజిస్టర్ కాబడిన కంపెనీ లను గుర్తించి ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అవార్డ్స్ ఇవ్వడటం జరుగుతుందని మొత్తం గా 14 రంగాల్లో నామినేటెడ్ చేయటం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. మన రాష్ట్రం లో మెరుగైన వనరులు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడంపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ దృష్టి సారించాలన్నారు. మన రాష్ట్రంలో మరో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని, %ూ%4 మోడల్ ద్వారా సామాన్యుడిని సైతం పైకి తేవాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ మన రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా హైదరాబాద్ ను గమనించవచ్చని మంత్రి అన్నారు.గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు 12 రంగాల్లో 15 అవార్డులను అందించనున్నారని వివరించారు. ప్రభుత్వానికి, పరిశ్రమలకు మధ్య వారధిలా ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ పనిచేస్తుందన్నారు. మన రాష్ట్రంలో 13 పోర్ట్స్ ను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ కాదు ఫోర్ ఇంజన్ సర్కార్ మన రాష్ట్రంలో ఉందని, టర్బో ఇంజన్ రూపం లో చంద్రబాబు, లోకేష్, పవన్,బీజేపీ లు లాంటి ఫోర్ ఇంజన్ లు కలిగి ఉన్నాయని ఇక అభివృద్ధిలో వెనకడుగు వేసే పరిస్థితి లేదన్నారు. పారిశ్రామిక వేత్తల తో పాటు ఉద్యోగస్తులకు కూడా అవార్డ్స్ ఏర్పాటు చేస్తే ఉద్యోగులకు, పారిశ్రామిక వేత్తలకు మధ్య సత్సంబందాలు పెరుగుతాయని మంత్రి కొల్లు రవీంద్ర అభిప్రాయ పడ్డారు.ముందుగా మంత్రి పార్థసారథి ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఆడియో విజువల్(ఏవీ)ని విడుదల చేయగా, మంత్రి కొల్లు రవీంద్ర అవార్డుల బ్రోచర్ ను విడుదల చేశారు. ఎన్టీయర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా అవార్డుల లోగోను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఏపీ ఛాంబర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రిజిస్టర్ అయిన లేదా పనిచేస్తున్న సంస్థలు తమ నామినేషన్లను ధాఖలు చేయడానికి అర్హులని అన్నారు. నామినేషన్లను జూలై 30 లోపు ధాఖలు చేయాలని సూచించారు. నామినేషన్ల ధాఖలు కోసం వెబ్ సైట్ ను సందర్శించాల్సిందిగా కోరారు. విజేతలను ఈ ఏడాది ఆగస్టు 30న నిర్వహించే కార్యక్రమంలో అవార్డులతో సత్కరించనున్నామని తెలిపారు. ఇతర వివరాలకు 9121221473, 9121221474, 9912092222 నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల లింకులు గత పాలకుల పాపమే

### హోంమంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులు బయటపడటానికి గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా సమావేశం జరిపిన ఆధారాలు లేవన్నారు. గంజాయి పండించే రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి కలిగించేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. జగన్కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తున్నా తనకు జెడ్ ప్లస్ పద్ధతి కల్పించాలని అడగటం గమనార్హమన్నారు. జగన్ను మించిన దగాకోరు ఈ దేశంలో ఎవరూ లేరని.. ఆయన పక్కనున్న సత్తిబాబు ఇంకా పెద్ద దగాకోరంటూ హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు నేపథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశాయి. అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిక్ భార్య సైరా బాను, మహమ్మద్ అలీ భార్య షమీమ్ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని విచారించారు. అలాగే ఉగ్రవాది మహమ్మద్ అలీ వరుసకు సోదరుడు మహబూబ్ బాషా బావమరిది జమాల్నూ కాప్స్ అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఉగ్రవాదుల భార్యలను పోలీసులు రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో వారిని పోలీసులు రాయచోటి సబ్జైలుకు తరలించారు.

# సింగయ్యను కుక్కతో పోల్చుతారా?

### దళితులంటే చంద్రబాబుకు అంత చులకనా : వైసీపీ నేత శైలజానాథ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెంటపాళ్ల టూర్ సందర్భంగా ఆయన కారు కింద పడి చనిపోయిన సింగయ్య వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. సింగయ్యను జగన్ కారు బలిగొందని ఇప్పటికే ఆరోపణలు చేస్తున్న టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు.. నిన్న ఆయన భార్యతో అబద్ధాలు చెప్పించారంటూ కుప్పం టూర్ లో ఆరోపించారు. అక్కడితో ఆగకుండా కుక్క పిల్లను వదిలేసినట్లు కారు కింద పడ్డ సింగయ్యను వదిలేసి వెళ్లిపోయారన్నారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ మండిపడింది. ప్రమాదవశాత్తు మృతి చెందిన దళితుడు సింగయ్యను చంద్రబాబు కుక్కతో పోల్చడం దారుణమని వైసీపీ సీనియర్ నేత సాకె శైలజానాథ్ మండిపడ్డారు. సింగయ్య మృతిపై అనుమానం ఉందని ఆయన భార్య చెప్పడం ద్వారా చంద్రబాబు కుట్రల్ని బద్దలు చేశారన్నారు. నిజం చెప్పినందుకు సింగయ్య భార్యను లోకేష్ మనుషులు బెదిరిస్తారా? ఇంతకన్నా నీచ రాజకీయం ఇంకెక్కైనా ఉంటుందా అని శైలజానాథ్ ప్రశ్నించారు. వికృత రాజకీయాలు చేయడం చంద్రబాబు నైజం అన్నారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా చంద్రబాబు భాషలో మార్పు రావడం లేదని, దళితులు, అణగారిన వర్గాల పట్ల తన అసహనాన్ని ప్రదర్శించకుండా ఉండలేకపోతున్నారని శైలజానాథ్ విమర్శించారు. సత్తెనపల్లి లో జరిగిన సింగయ్య మరణంపై చంద్రబాబు నీచంగా మాట్లాడటం ద్వారా తన నైజాన్ని మరోసారి చాటుకున్నారననారు. కారు కింద సొంత పార్టీ కార్యకర్త పడితే కుక్క పిల్లలా లాగిపడేశారని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడన్నన్నారు. చనిపోయిన వ్యక్తిని కుక్కతో పోల్చడం వెనుక దళితులపై చంద్రబాబు తనకు ఉన్న చులకలభావాన్ని చాటుకున్నారన్నారు. సింగయ్య మరణాన్ని అడ్డం పెట్టుకుని, వైయస్ జగన్పై పన్నిన కుతంత్రంను సింగయ్య భార్య ధైర్యంగా మాట్లాడి పటాపంచలు చేశారన్నారు. దళితుల పట్ల చంద్రబాబుకు ఎంత ప్రేమ ఉందనేది తమకు తెలుసని, మొన్న తెనాలిలో దళిత యువకులను పోలీసులు లాఠీలు విరిగేలా కొడితే వారిపై చర్యలు తీసుకోకుండా గంజాయి బ్యాచ్ అని విషప్రచారం చేశారని శైలజానాథ్ గుర్తుచేశారు. గత చంద్రబాబు పాలనను పక్కన పెడితే, ప్రభుత్వం ఏర్పాటైన ఈ ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది దళితుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. నిన్ననే చంద్రగిరిలో దళిత మహిళను బట్టలు చించి కొట్టారని, జేమ్స్ అనే యువకుడితే మూత్రం తాగించారని ఆరోపించారు. దళితుల మీద సాంఘిక బహిష్కరణలు ఎక్కువైపోయాయన్నారు. సాక్షాత్తు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇలాకాలో దళితులను సాంఘిక బహిష్కరణ చేసినా కనీసం దానిపై ఒక్క స్టేట్మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు. మం గళగిరి నియోజకవర్గంలో దళితులు నడిచారని రోడ్డు మైలపడిందని పసుపు నీళ్లతో కడిగిన దారుణం ఇప్పటికీ మా కళ్లలో కదులుతూనే ఉందన్నారు. ఒక దళితుడిని కారులో పక్కన కూర్చోబెట్టుకుని ఇంటికి వెళ్లినంత మాత్రాన దళితులను ఉద్ధరించినట్టు ప్రజలకు అనుకుంటారనే భ్రమల్లో నుంచి బయటకు రావాలని చంద్రబాబును శైలజానాథ్ కోరారు.

### రాజధాని రెండో విడత భూ సమీకరణకు గ్రామసభలు



అమరావతి: రాజధాని అమరావతి కోసం రెండో విడత భూ సమీకరణకు అధికారులు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. తాడికొండ మండల పరిధిలోని పాములపాడు, భేజాత్పురం, రావెల గ్రామాల్లో సభలు నిర్వహించిన ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఆయా గ్రామసభల్లో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్కుమార్, గుంటూరు ఆర్డీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. రాజధాని భూ సమీకరణకు రైతులు అంగీకారం తెలుపుతూనే తమ డిమాండ్లను అధికారుల ముందుంచారు. భూ సమీకరణతో తాము కూడా రాజధాని ప్రాంతంలో చేరతామని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణ్కుమార్ మాట్లాడుతూ రెండో విడత భూ సమీకరణకు రైతులు సానుకూలంగా ఉన్నారన్నారు. వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.

## జూలై 11 నుంచి 'నరివేట్ట' స్ట్రీమింగ్



రీసెంట్‌గా రిలీజ్ అయిన మలయాళ యాక్షన్–డ్రామా 'నరివేట్ట' చిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అలాంటి బ్లాక్ బస్టర్ ఇప్పుడు ఓటీటీలోకి రాబోతోంది. జూలై 11 నుంచి 'నరివేట్ట' చిత్రం సోనీ లివ్‌లోకి రాబోతోంది. ఇండియా సినిమా కంపెనీ బ్యానర్‌పై టిప్పుషన్, షియాస్ హసన్ నిర్మించిన ఈ చిత్రానికి అనురాజ్ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ నరివెట్ట చిత్రంలో టొవినో థామస్ ఇప్పటి వరకు పోషించిన ఓ పవర్ ఫుల్ పాత్రను పోషించారు. ఓ యంగ్ అండ్ హానెస్ట్ పోలీస్ కానిస్టేబుల్‌గా వర్గీస్ (టొవినో థామస్) నటించారు. వయనాడ్ ప్రాంతానికి వర్గీస్ ట్రాన్స్‌ఫర్ అవ్వడం, అక్కడి పరిస్థితులపై పోరాడటం అనే కాన్సెప్ట్‌ను అద్భుతంగా చూపించారు. ఆదివాసీ సంఘాలు తమకు భూమిని కేటాయించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడంపై తీవ్ర నిరసనలో వెల్లువెత్తుతాయి. ఈ పరిస్థితుల్ని ఆ కానిస్టేబుల్ ఎలా చక్కబెట్టాడు అనేది కథ. ఈ చిత్రంలో టోవినో థామస్‌తో పాటు, సూరజ్ వెంజరమూడు, చేరన్, ఆర్య సలీం, ప్రియంవద కృష్ణన్, ప్రణవ్ టియోఫిన్ వంటి వారు నటించారు. ఎన్ ఎం బాదుషా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా, జేక్స్ బెజోయ్ సంగీతం దర్శకుడిగా పని చేశారు. ఇది ఆలోచింపజేసే ఓ ఎంగేజింగ్ డ్రామా. అందరూ తప్పక చూడవలసిన చిత్రం.

# 'హరి హర వీరమల్లు' ట్రైలర్..
## గర్జించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' ట్రైలర్ విడుదలైంది. పవన్ కళ్యాణ్ చారిత్రక యోధుడిగా కనువిందు చేయనున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు విశేష స్పందన లభించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ తో అంచనాలు రెట్టింపు అయ్యాయి. జూలై 3(గురువారం) హైదరాబాద్ లోని విమల్ థియేటర్ లో 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గంభీరమైన రూపాన్ని కనబరుస్తూ, సనాతన ధర్మం పట్ల మక్కువను వ్యక్తపరుస్తూ.. భయమనేది ఎరుగని వీరుడు 'వీరమల్లు'గా పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు నభూతో నభవిష్యత్. వీరమల్లు పాత్ర కోసం తనని తాను మలచుకున్న తీరు అమోఘం. యాక్షన్ సన్నివేశాల్లో పవన్ కళ్యాణ్ మరింతగా ఆకట్టుకున్నారు. తన అద్భుతమైన అభినయం, ఆహార్యంతో వీరమల్లు పాత్రకు ప్రాణం పోశారు. ట్రైలర్‌లోని "ఆంధి వచ్చేసింది" అనే డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ స్ఫూర్తిదాయక రాజకీయ ప్రయాణాన్నిఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన మాటను గుర్తు చేసేలా ఉన్న ఈ డైలాగ్.. అభిమానుల రోమాలు నిక్కబొడిచేలా చేస్తోంది. "అందరూ నేను రావాలని దేవుడిని ప్రార్థిస్తారు... కానీ మీరు మాత్రం నేను రాకూడదని కోరుకొంటున్నారు" అనే మరో డైలాగ్ కూడా పవన్ కళ్యాణ్ ప్రస్తుత ఇమేజ్ కి తగ్గట్టుగా అభిమానులు మెచ్చేలా ఉంది.

అలాగే అభిమానుల కోసం దేశవ్యాప్తంగా పలు థియేటర్లలో ట్రైలర్ ను ప్రదర్శించారు. భారీ సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో థియేటర్లన్నీ కళకళలాడాయి.

'హరి హర వీరమల్లు' ట్రైలర్ ను మూడు నిమిషాల నిడివితో రూపొందించారు. ట్రైలర్ లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉంది. పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్తగా కనిపిస్తున్నారు. ఢిల్లీ సుల్తానులు నుండి సనాతన ధర్మాన్ని రక్షించడానికి నడుం బిగించిన యోధుడు, మొఘల్ శక్తిని ధిక్కరించిన వీరుడు 'వీరమల్లు'గా పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు కట్టిపడేసింది. మొఘల్ సామ్రాజ్యంలో అత్యంత అపఖ్యాతి పాలైన పాలకులలో ఒకరైన ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ భయంకరంగా కనిపిస్తున్నారు. 'కోహినూర్ వజ్రం' కోసం పోరాటం, మొఘలులతో వీరమల్లు తలపడటం వంటి సన్నివేశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

# 'రామాయణ: ది ఇంట్రడక్షన్'
## రిలీజ్, గ్రౌండ్ బ్రేకింగ్ కొలాబరేషన్

5000 సంవత్సరాల క్రితం జరిగిన గొప్ప ఇతిహాసం ప్రపంచవ్యాప్తంగా 2.5 బిలియన్ల మంది భక్తికి ప్రతీక నమిత్ మల్హోత్రా 'రామాయణ' రెండు భాగాల లైవ్–ఆక్షన్ సినిమాటిక్ యూనివర్స్‌గా, ఇప్పటివరకు



రూపొందిన అతి పెద్ద టెంట్‌పోల్ సినిమాల స్థాయిని రీఇమాజిన్ చేయ నుంది. ఈ చిత్రం హాలీ వుడ్, భారతదేశానికి చెం దిన ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే, ఇప్ప టివరకు ఎప్పుడూ చూడని గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబో తోంది. నితేశ్ తివారీ దర్శ కత్వంలో, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, 8 సార్లు ఆస్కార్ అందు కున్న విఎఫ్ఎక్స్ స్టూడియో డిఎన్ఈజి సంయుక్తంగా, యాష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మి స్తున్న రామాయణ, ఐమాక్స్ కోసం చిత్రీకరించబడుతోంది. ఈ చిత్రం పార్ట్ 1 దీపావళి 2026లో, పార్ట్ 2 దీపావళి 2027లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# పోలీస్ వారి హెచ్చరిక
## నుంచి సాంగ్ లాంచ్

పోలీస్ వారి హెచ్చరిక సినిమాలోని సామాజిక చైతన్య గీతాన్ని ఎర్ర అక్షరాల రచయిత , తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు పరుచూరి గోపాల కృష్ణ ఆవిష్కరించారు. అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మించారు.



ఈ సందర్భంగా పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ..చాలా రోజుల తరువాత వెండితెర పైన మళ్ళీ ఇటువంటి అభ్యుదయ గీతాన్ని చూస్తున్నాను ఈ పాటలో ఉన్న గమ్మత్తు వైవిధ్యం ఏమిటంటే ఇది ఏ పార్టీనో ఏ సిద్ధాంతాన్నో ప్రచారం చేసే పాట కాదు ఈ సినిమా కథ ప్రస్తావిస్తున్న ఒకానొక ఘోరాన్ని నిగ్గదీసి ప్రశ్నించే పాట అన్నారు. చిత్ర దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ... తెలుగు సినీ పరిశ్రమలో భుజం మీద ఎర్ర శాలువాను కప్పుకొని తిరుగుతున్న అభ్యుదయ అక్షరం పరుచూరి గోపాలకృష్ణ గారి చేతుల మీదుగా ఈ ప్రశ్నించే పాట ఆవిష్కరించ బడడం తమ యూనిట్ మొత్తానికి సంతోషాన్ని కలిగిస్తుందని" పేర్కొన్నారు. చిత్ర నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ "సినీ పెద్దలందరి ఆశీస్సులతో మా సినిమా ను జూలై మూడవ వారంలో విడుదల చేస్తున్నాము , త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాము , సమాజం లోని అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే పక్కా కమర్షియల్ సినిమా గా మేము ఈ చిత్రాన్ని రూపొందించాము" అని వివరించారు.

# "తమ్ముడు"లో మైండ్ బ్లోయింగ్
## యాక్షన్, అమేజింగ్ విజువల్స్

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శ కత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తు_న్నారు. "తమ్ముడు" సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌తో పాటు చిత్ర క్యారెక్టర్‌లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరోయిన్ వర్ష బొల్లమ్మ.



నేను గతంలో ఎస్వీసీ సంస్థలో "జాను" అనే మూవీలో నటించాను. "తమ్ముడు" కోసం పిలవగానే వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్ లో వెంటనే ఓకే అయ్యాను. దర్శకుడు వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుంది. మీకు ఇబ్బంది ఉంటే ఇప్పుడే చెప్పండి అన్నారు. నేను ఛాలెంజింగ్ గా తీసుకుని చేస్తాను అని చెప్పాను. అలా చిత్ర క్యారెక్టర్ కు నేను సెలెక్ట్ అయ్యాను. హీరో నితిన్ క్యారెక్టర్ జై కు చిత్ర డ్రైవింగ్ ఫోర్స్ లా ఉంటుంది. జై కు అన్ కండిషనల్ గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. వారి మధ్య ఉన్న రిలేషన్ చాలా బాగుంటుంది. ఈ సినిమా కోసం నేను మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా. రియల్ లైఫ్ లో కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఉండేది. అది ఈ సినిమాతో కుదిరింది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడాన్ని ఎంజాయ్ చేశాను. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే అడుగువేసే క్యారెక్టర్ చిత్రది. నా రియల్ లైఫ్ లో నేను అలా కాదు.

తమ్ముడు మూవీ టైటిల్ ఈ కథకు యాప్ట్. పవన్ గారి ఒక సూపర్ హిట్ మూవీ ఈ టైటిల్ తో ఉండటం మేము హ్యాపీగా ఫీలయ్యే విషయం. నా క్యారెక్టర్ కు "తమ్ముడు" కథలో మంచి ప్రాధాన్యత ఉంటుంది. బిగిల్ మూవీ తర్వాత ఫిజికల్ గా శ్రమించిన చిత్రమిదే. ఈ చిత్రంలో లయ గారు మరో కీ రోల్ చేస్తున్నారు. ఆమె జర్నీ మా అందరికీ ఇన్పిరేషన్. హీరోయిన్ గా ఒక కెరీర్ చూసిన ఆమె పర్సనల్ లైఫ్ లోకి వెళ్లడం, మళ్లీ ఇప్పుడు రీ ఎంట్రీ ఇవ్వడం స్ఫూర్తిగా తీసుకోవచ్చు. ఆమె కెరీర్ లో జరిగిన విశేషాలు మాతో షేర్ చేసుకునే వారు.

"తమ్ముడు" మూవీని ఏదైనా స్టూడియోలో ఉన్న చిన్న అడవిలో కూడా షూట్ చేయొచ్చు కానీ సహజంగా ఉండేలా మారేడుమిల్లి అడవిలో చిత్రీకరించాం. అది దట్టమైన అడవి. వర్షాకాలంలో పాములు, తేళ్లు కనిపించేవి.

# జూలై 25న ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్



1960ల నాటి ఎమ్‌సియు కాలక్రమంలో రీడ్ రిచర్డ్స్ మరియు అతని సహచరుడిని చూడటానికి అభిమానులు సిద్ధమవుతున్నారు, ఈ కొత్త సినిమా ప్రయాణం కోసం వారి శక్తులు ఎలా అభివృద్ధి చెందాయో చూడటం ఉత్సాహంగా ఉంటుందిరీడ్ రిచర్డ్స్ (మిస్టర్ ఫెంటాస్టిక్) పాత్రలో పెడ్రో పాస్కల్ ఫెంటాస్టిక్ ఫోర్ నాయకుడు, రీడ్ రిచర్డ్స్ తన శరీరాన్ని తిరిగి ఆకృతి చేయడానికి తన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. కానీ ఈ వెర్షన్ ఒక కొత్త మలుపును పరిచయం చేస్తుంది: రీడ్ రబ్బరు లాగా ఉండడమే కాకుండా, అతను స్థలాన్ని కూడా తారుమారు చేస్తాడు, దాదాపు అపరిమిత స్థితిస్థాప కతను అనుమతిస్తాడు. అతని మానవాతీత తెలివితేటలతో కలిపి, అతను ఎమ్‌సియు యొక్క అత్యంత బలీయమైన శాస్త్రీయ మనస్సులలో ఒకరిగా మిగిలిపోయాడు. అతని సాగతీత క్వాంటం షిమ్మర్‌తో చిత్రీకరించబడింది.

సూ స్టార్మ్ (ఇన్విజిబుల్ ఉమెన్) గా వెనెస్సా కిర్బీ

తరచుగా తక్కువ అంచనా వేయబడిన సూ స్టార్మ్ జట్టు యొక్క వ్యూహాత్మక మరియు భావోద్వేగ మిళితమైన వ్యక్తిగా ఉద్భవిస్తుంది. ఆమె తనను మరియు ఇతరులను అదృశ్యంగా మార్చుకోగలదు, కానీ ఆమె నిజమైన బలం క్షిపణుల నుండి ఇంటర్ డైమెన్షనల్ శక్తి వరకు దాడులను నిరోధించేంత శక్తివంతమైన సైయోనిక్ శక్తి క్షేత్రాలను ఉత్పత్తి చేయడంలో ఉంది. ఈ పునరావృతంలో, సూ ద్వితీయ పాత్రగా కాకుండా, వారిలో బలమైన వ్యక్తిగా చిత్రీకరించబడింది.

జానీ స్టార్మ్ (హ్యూమన్ టార్చ్) గా జోసెఫ్ క్విన్

జట్టు నివాసి హాట్‌హెడ్ జానీ స్టార్మ్ మెరుగైన పైరోకినిసిస్‌తో తిరిగి వస్తాడు. అతను మంటల్లో వెలిగిపోతాడు మరియు సోనిక్ వేగంతో ఎగురుతాడు, కానీ ఇప్పుడు భారీ పేలుళ్లను గ్రహించి దారి మళ్లించగలడు, వాటిని ప్రొపల్షన్ కోసం లేదా ఆయుధాలుగా ఉపయోగిస్తాడు. అగ్నిపై అతని నియంత్రణ ఇప్పుడు దాదాపు ప్రాథమికమైనదిగా చిత్రీకరించబడింది. కాస్మిక్–స్థాయి వేడిని తట్టుకుని, మార్చగల అతని సామర్థ్యం అతన్ని భూమికి ఆవల యుద్ధాలలో ముప్పుగా మారుస్తుంది.

## సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి



సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫడిసి బోర్డు రూమ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆన్లైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# సోలో బాయ్ ప్రేక్షకులను
## పూర్తిగా తృప్తిపరుస్తుంది

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి హీరోయిన్స్ గా నవీన్ కుమార్ దర్శకత్వంలో సతీష్ నిర్మాతగా జూలై 4వ తేదీన ప్రేక్షకులు ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. త్రిలోక్ సుద్దు ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా చేయగా ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేశారు. సోలో బాయ్ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో చిత్ర నిర్మాత సతీష్ మీడియా వారితో ఇంటర్వ్యూలో పాల్గొని మీడియావారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది.

సోలో బాయ్ చిత్ర ప్రస్థానం ఎలా మొదలైంది?

సోలో బాయ్ చిత్ర హీరో గౌతమ్ కృష్ణ నాకు చాలా మంచి స్నేహితుడు. అతను ఈ సినిమా లైన్ చెప్పినప్పుడు మధ్యతరగతి కుటుంబంలోని 17 సంవత్సరాల నుండి సెటిల్ అవ్వడానికి పడే కష్టం తాలూకా పాయింట్ నాకు చాలా బాగా నచ్చింది.

ప్రొడక్షన్ విషయంలో మీరు తీసుకున్న జాగ్రత్తలు ఏంటి?

అనవసరమైన ఖర్చులు ఎక్కడ పెట్టకుండా ప్రతి విషయంలో జాగ్రత్తపడి ఖర్చు పెట్టాము. చిత్రానికి పనిచేసిన యంగ్ టీం అంతా తక్కువ రెమ్యూనరేషన్ తీసుకుంటూ సినిమాకు బాగా సపోర్ట్ చేశారు. సినిమా విడుదల తర్వాత వారికి లాభాల నుండి తగ్గ డబ్బును ఇస్తాను.

ప్రస్తుత సినిమాలపై, బయట మార్కెట్ పై మీ ఉద్దేశం ఏంటి?

గతంలో బట్టల రామకృష్ణ బయోపిక్ సినిమా తీసినప్పుడు ఒక ఎక్స్పరిమెంట్ లాగా చేశాము. అది మాకు వర్కౌట్ అయింది. ఇప్పుడు ఆ సమయంలో నేర్చుకున్న వాటిని బేస్ చేసుకుని తగ్గ జాగ్రత్తలు తీసుకుంటూ సోలో బాయ్ సినిమా చేశాము. కానీ ప్రస్తుతం స్టార్స్ ఉన్న సినిమాలకు థియేటర్లు ముందుగానే బ్లాక్ అవుతున్నాయి. సింగిల్ స్క్రీన్స్ పై ఇంకా బ్యాలెన్స్ కాలేదు.

సినిమా రన్ టైమ్ ఎంత? ఎన్ని థియేటర్లలో విడుదల కానుంది?

ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకునేప్పటికీ రెండు గంటల పది నిమిషాలు ఫైనల్ అవుట్ పుట్ వచ్చింది. %ఖ/ూ% సర్టిఫికేట్ తో ఆంధ్ర తెలంగాణలో కలిపి సుమారు 120 నుండి 150 స్క్రీన్స్ మధ్యలో విడుదల కానుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044